తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

30 జూన్ 2024

సంపుటి : 02

సంచిక : 27

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# హెరిటేజ్ సిటీగా ఓరుగల్లు

- హైదరాబాద్ తో సమానంగా వరంగల్ అభివృద్ధి
- రింగ్ రోడ్డు నిర్మాణానికి సత్వరమే భూసేకరణ చేపట్టాలి
- స్మార్ట్ సిటీ పనులను వేగవంతం చేయాలి
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై డీటెయిల్ రిపోర్ట్ తయారు చేయండి
- సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు తొందరగా పూర్తి చేయండి..
- అంచనాల విలువ పెంపుపై రిపోర్టు ఇవ్వండి..
- వరంగల్ మాస్టర్ ప్లాన్ 2050 సంవత్సరల వరకు డిజైన్ చేయండి..
- మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం కోసం భూసేకరణ చేపట్టండి
- అధికారుల పనితీరు మారకపోతే చర్యలు తప్పవు
- మొక్క నాటి వన మహోత్సవం ప్రారంభించిన
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి







తరంగాలు/హన్మకొండ

హైదరాబాద్ తో పోటీపడేలా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇకపై తాను ప్రత్యేక ఫోకస్ పెడతానని పేర్కొన్నారు. అధికారులు వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్లో వరంగల్ మహానగర పాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందులో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి 8 అంశాలపై మూడు గంటలపాటు హనుమకొండ కలెక్టరేట్

-మిగతా 2 లో




## మొదలైన అమర్‌నాథ్ యాత్ర

- భారీగా భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రారంభం

జమ్ము, భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న అమర్ నాథ్ యాత్ర శనివారం మొదలయింది. పవిత్ర గుహలో శివలింగ దర్శనానికి భక్తులు భారీ ఎత్తున్న రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 48 కిమీ. నున్వాన్-పహల్గామ్ మార్గం, 14 కిమీ.

-మిగతా 2 లో

## అంజన్న సన్నిధిలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్





తరంగాలు ప్రతినిధి/జగిత్యాల:

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శనివారం కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. హైదరాబాద్ నుంచి రోడ్డుమార్గంలో కొండగట్టుకు వచ్చిన పవన్ కల్యాణ్‌కు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. డిప్యూటీ సీఎం హెూదాలో తొలిసారి కొండగట్టుకు వచ్చిన పవన్ కల్యాణ్‌ను చేసేందుకు స్థాని కులు భారీగా ఆలయానికి తరలివచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి

-మిగతా 2 లో




## గ్రామానికి ఒకటి మీ సేవ కేంద్రం

- మహిళలకు ఆర్థికచేయూత
- గ్రామాల్లో మీ సేవ కేంద్రాల అప్పగింత
- శిక్షణతో పాటు, రుణ మంజూరుకు కసరత్తు

తరంగాలు-హైదరాబాద్,

స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం బంపర్ ఆఫర్ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో మీ సేవ కేంద్రాలను కూడా మహిళా సంఘాలకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ సేవ, మీ సేవ పేరుతో కేంద్రాలను మంజూరు చేస్తోంది.

-మిగతా 3 లో



## కేజ్రీవాల్‌కు 12 వరకు జ్యుడిషియల్ కస్టడీ

న్యూఢిల్లీ,

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు 3 రోజుల సీబీఐ కస్టడీ శనివారం పూర్తయింది. కస్టడీ ముగియడంతో సీబీఐ అధికారులు.. కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరిచారు. విచారించిన రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీకి మరో 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ తీర్పు వెలువరించింది. జులై 12 వరకు ఆయన రిమాండ్‌లో ఉండనున్నారు. కోర్టు తీర్పుతో కేజ్రీ, ఆమ్

-మిగతా 2 లో



## ప్రజాపాలనలో ఇంతటి నిర్బంధమా?

- గృహ నిర్బంధంపై బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి

వరంగల్,

ప్రజా పాలనలో పోలీస్‌ల పహారాలు, నిర్బంధాలు ఎందుకు అని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అంటూ బీరాలు

-మిగతా 3 లో

## కాంగ్రెస్ అభివృద్ధిలో కీలక భూమిక

- రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేసిన నేత
- డిఎస్ మృతికి సిఎం రేవంత్ సంతాపం



తరంగాలు-హైదరాబాద్,

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తంచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పనిచేసిన డీఎస్.. కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను

-మిగతా 3 లో



## ఇంటర్ ప్రవేశాలు జూలై31 వరకు పొడిగింపు

హైదరాబాద్,

రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ బోర్డు గడువు పొడిగించింది. జులై 31వ తేదీ వరకు ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు అధికారులు

-మిగతా 2 లో

## ఘనంగా సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం

- నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నేతలు



తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణ ఉద్యమ గాయకుడు, మాజీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. సాయిచంద్‌కు కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,

-మిగతా 3 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# హెరిటేజ్ సిటీగా ఓరుగల్లు







(మొదటి తరువాయి)

లో సమీక్ష నిర్వహించారు. రింగ్ రోడ్డు, నిర్మాణం స్మార్ట్ పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, విమానాశ్రయం పరిస్థితి, కాలోజీ కళాక్షేత్రం పనులు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ అభివృద్ధిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొదట రింగ్ రోడ్డు నిర్మాణం పై హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ రెండు ఫేసుల్లో 13 కిలోమీటర్ల వరకు చేపట్టనున్న రింగ్ రోడ్డు నిర్మాణానికి మొదట సత్వరమే భూ సేకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆ తర్వాతే నిర్మాణ పనులను చేపట్టాలని సూచించారు. వరంగల్ నుంచి ఇతర జిల్లాలకు రవాణా సౌకర్యం మెరుగుపడేలా జాతీయ రహదారుల కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు వరంగల్లో భారీ వర్షాలు కురిసినప్పుడు కాలనీలు మునుగుతున్నాయని ఇందుకోసం శాశ్వతంగా పరిష్కారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకరం చుట్టాలని, నాలాల ఆక్రమణపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. నాలాల్లో శిల్టును ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. హైదరాబాదులో చేపడుతున్న కొత్త పద్ధతులను వరంగల్లో ప్రయోగించాలని పేర్కొన్నారు. అక్కడ వరదలు వచ్చినప్పుడు ఏం చర్యలు తీసుకుంటున్నారో ఇక్కడ అమలు చేయాలని అధికారులకు సూచించారు. నాలాలపై అక్రమ నిర్మాణాలు ఉంటే వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పై డీటెయిల్ రిపోర్ట్ తయారు చేయాలని అధికారుల ఆదేశించారు. వర్షం కురిచినప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల అంచనాల వ్యయం ఎందుకు పెరిగిందని అధికారులను ప్రశ్నించారు. ఈపీసీ పద్ధతిన పనులు చేపడుతున్నందున అలా పెంచే వీలు లేదని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల విలువ అంచనాల పెంపుపై ప్రత్యేక రిపోర్టు తయారుచేయాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ అభివృద్ధికి సమగ్రమైన మాస్టర్ ప్లాన్ 2050 సంవత్సరం వరకు డిజైన్ చేయాలని సూచించారు. సమగ్ర వివరాలతో డిజైన్ రూపొందించాలని ఆదేశించారు. వరంగల్ లో హైదరాబాదులో ఉన్న నిలోఫర్ ఆస్పత్రి లాగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటా మని వెల్లడించారు. మమునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన నిధులు కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుందో తెలుసుకోవాలని పేర్కొన్నారు. అలాగే సెప్టెంబర్ 9 నాటికి కాళోజి కళాక్షేత్రం నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఇందులో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని తెలిపారు. పనులు పూర్తి చేసి ప్రారంభించ డానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అత్యవసర సమయంలో ఆపరేషన్లు ఇతర వైద్య సేవలకు నిమ్స్ లో అందిస్తున్నట్లుగా ఎంజీఎం ఆస్పత్రిలో ఎన్ఓసి ఇచ్చే అంశంపై పరిశీలన జరుపుతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎమర్జెన్సీ సమయంలో సర్జరీలు, వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు సిబ్బందికి తగిన పారితోషికం అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. స్వశక్తి మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామని వెల్లడించారు. స్కూల్ విద్యార్థుల యూనిఫాంలో సంబంధించిన పెండింగ్ బిల్స్ ఉంటే వెంటనే చెల్లించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వ శాఖల యూనిఫామ్ లు కుట్టించే బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించే అవకాశం ఉందని ఈ విషయాన్ని చర్చించి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇందిరా మహాశక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలో వరంగల్ అభివృద్ధిపై జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి సమగ్రంగా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఇందులో సమగ్ర వివరాలతో ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధికి 6115 కోట్ల నిధులు అవసరమని ప్రాథమికంగా గుర్తించామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనంతరం స్వశక్తి మహిళలకు 518 కోట్ల 71 లక్షల 20వేల చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు.

## వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతాం

-సీఎం సూచనలను తీసుకుంటాం..

-జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతామని జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో ప్రజా ప్రతినిధి అధికారులతో కలిసి వరంగల్ సమగ్ర అభివృద్ధిపై సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. శనివారం సాయంత్రం హనుమకొండ కలెక్టరేట్ వరంగల్ నగర అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. రింగ్ రోడ్డు భూసేకరణ అంశం వేగవంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ వ్యాయం అంచనాల పెంపుపై సమగ్రంగ చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ఎందుకు అంచనాలు పెంచాల్సి వచ్చిందనే అంశంపై కులంకషంగా చర్చించి అధికారుల నుంచి రిపోర్ట్ తీసుకుంటామని పేర్కొన్నారు. నాలాల అక్రమణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం తదితర అంశాలపై లోతుగా అధ్యయనం చేస్తామని వెల్లడించారు. సూపర్ స్పెషాలిటీ పనులు మరింత వేగవంతంగా చేపట్టేలా అధికారులు చల్లలు తీసుకోన ఆదేశించారు. వెంటనే వైద్య సేవలు ప్రజలకు అందు బాటులకు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. త్వరలో నిర్వహించే సమావేశంలో అన్ని చర్చించి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

## సీఎం ఆదేశాలను పాటిస్తాం..

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

వరంగల్ నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సూచనలను పాటిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో నిర్వహించిన ప్రతి అంశాన్ని చిత్తశుద్ధితో అమలు చేసేందుకు ముందుకు సాగుతామని తెలిపారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, దీనిపై సమగ్ర సర్వే నిర్వహిస్తామని చెప్పారు. అదేవిధంగా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. అంచనాల పెంపుపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం మమునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులను త్వరగా చేపడతామని పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో చర్చించిన అన్ని అంశాలను పరిష్కారంచే దిశగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

## స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలి

-ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వరంగల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేసేందుకు స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రిని కోరారు. కడియం శ్రీహరి సమీక్ష సమావేశంలో పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రింగ్ రోడ్డు నిర్మాణంతోపాటు, జాతీయ రహదారుల అనుసంధానం అది ఎలా సాధ్యమవుతుంది అన్ని వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. వరంగల్ మాస్టర్ ప్లాన్ 2050 డీటెయిల్ రిపోర్టు తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. వరంగల్ కు ప్రాచీనంగా ఎంతో పేరు ఉందని నగరాన్ని హెల్త్ సిటీగా, ఏకో టూరిజం సిటీగా మార్చేందుకు తగిన ప్రణాళికలు రూపొందించా లని ముఖ్యమంత్రి తీసుకువచ్చారు. ఓకే వరంగల్ నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి ఇన్చార్జి మంత్రి ప్రజాప్రతినిధులు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర పర్యావరణ, అటవీ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రోడ్ల భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ రామచంద్రు నాయక్ , ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, బండ ప్రకాష్, శాసనసభ్యులు కడియం శ్రీహరి నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని మామిడాల, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ దాన కిషోర్ రాష్ట్ర టూరిజం, కల్చర్ యూత్ అడ్వాన్స్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్ , రాష్ట్ర వైద్య శాఖ కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టియానో జెడ్ చోంగ్తో,ఇంధన శాఖ సెక్రటరీ రోనాల్డ్ రోస్, హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా, వరంగల్ పోలీస్ కమిషనర్, అంబర్ కిషోర్ జా , రోడ్ల భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీ హరిచందన, సర్ఫ్ సీఈవో దివ్య, రాష్ట్ర హౌసింగ్ శాఖ స్పెషల్ సెక్రటరీ విపి గౌతమ్, రోడ్ల భవనాల శాఖ జాయింట్ సెక్రటరీ హరీష్ , సమాచార పౌర సంబంధాల శాఖ మరియు దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు, ఎన్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి హనంకొండ డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ బి లావణ్య ,హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్త , వివిధ శాఖల రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు, అదనపు కలెక్టర్లు,అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మొదలైన అమర్‌నాథ్ యాత్ర

(మొదటి తరువాయి)

బల్తాల్ మార్గం గుండా యాత్రికుల మొదటి బ్యాచ్ కదిలింది. రెండు మార్గాలల్లోని యాత్రికుల బ్యాచ్ లను సంబంధిత డిప్యూటీ కమిషనర్లతో పాటు పోలీసు, సివిల్ అధికారులు సాగనంపారు. జమ్మూలోని భగవతి నగర్ లోని యాత్రి నివాస్ బేస్ క్యాంపు నుంచి 4603 భక్తుల మొదటి బ్యాచ్కు జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ సిన్హా జెండా ఊపి పంపారు. 1881 మంది యాత్రికులు ఉన్న రెండో బ్యాచ్ ను కూడా భగవతి నగర్ బేస్ క్యాంప్ నుంచి పంపారు. భక్తుల రక్షణ కోసం పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఇండో-టిబెటన్ బార్డర్ పోలీసులను మోహరించారు. వైమానిక నిఘా కూడా పెట్టారు. ఇదిలావుండగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పవిత్ర యాత్రకు ఉపక్రమించిన యాత్రికులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పరమశివుడి ఆశీస్సులతో భక్తులందరూ వర్ధిల్లాలని కోరారు.

# అంజన్న సన్నిధిలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



(మొదటి తరువాయి)

రోడ్డు మార్గంలో శనివారం ఉదయం ఆయన కొండగట్టుకు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయనకు దారి పొడవునా అభిమానులు ఘనస్వాగతం పలికారు. ముందుగా హైదరాబాద్ శివారులోని తుర్కపల్లిలో పవన్ కల్యాణ్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చారు.తుర్కపల్లి నుంచి బయ ల్దేరిన తర్వాత సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి వద్ద కూడా జనసేన అధినేతకు ఘన స్వాగతం లభించింది. అక్కడ పవన్ కల్యాణ్‌ను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అభిమానులు అందించిన వీరఖడ్గంతో ఆయన ఫొటోలకు పోజులి చ్చారు. అనంతరం అభి మానులకు అభివాదం చేసుకుంటూ కొండగట్టుకు బయల్దేరి వచ్చారు. ఏపీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో పవన్ కల్యాణ్ వారాహి అమ్మవారి దీక్షను చేప ట్టారు. 11 రోజుల పాటు నిష్టతో ఈ దీక్షను పాటించనున్నారు. ఈ క్రమంలోనే తమ ఇల వేల్పు అయిన కొండగట్టు ఆంజ నేయ స్వామిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కాగా, గత ఏడాది ఎన్నికలకు ముందు ప్రచారం మొదలుపెట్టిన పవన్ కల్యాణ్..తన వారాహి ప్రచార రథానికి కొండగట్టులోనే ప్రత్యేక పూజలు చేయిం చారు. అనంతరం వారాహి విజయయాత్రను నిర్వహించారు.

# కేజ్రీవాల్‌కు 12 వరకు జ్యుడిషియల్ కస్టడీ

(మొదటి తరువాయి)

ఆద్మీ పార్టీకి షాక్ తగిలినట్లైంది. కేజీవ్రాల్‌ని మరి కాసేపట్లో తీహార్ జైలుకు తరలించనున్నారు. అరవింద్ కేజీవ్రాల్‌ను వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని బీజేపీని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. ఇందులో భాగంగా శనివారం ఢిల్లీలోని దిన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయం ఎదుట ఆప్ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ఆ క్రమంలో బీజేపీకి వ్యతిరేకంగానినాదాలు చేశాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థల దుర్వినియోగం, నియంత పాలన అంతం.. కోసం అంటూ పార్టీ శ్రేణులు ప్లకార్డులను ప్రదర్శించాయి. మరోవైపు బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద అనుమతి లేదంటూ ఆప్‌కి చెందిన ఆందోళనకారులను పోలీసులు నిలిపివేసే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.

# అమ్మ పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమం



**తరంగాలు-ఆసిఫాబాద్,**

కాగజ్ నగర్ మండలం వంజీరి చెకోపోస్టు సమీపంలో భాజపా కొమురం భీం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపెల్లి శనివారం ఆధ్వర్యంలో అమ్మ పేరు మీద మొక్క నాటుదాం అనే కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు సిందం భాజపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఆ పార్టీ కొమురం భీం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు హాజరు కానున్నారని తెలిపారు.

# గ్రామానికి ఒకటి మీ సేవ కేంద్రం

(మొదటి తరువాయి)

ప్రభుత్వ నిర్ణయంతో గ్రామీణ ప్రజలకు మీ సేవ ద్వారా ఆన్‌లైన్ సేవలు అందడంతో పాటు వాటి నిర్వహణ ద్వారా మహిళా సంఘాలు కూడా ఆర్థికంగా లాభం పొందనున్నాయి. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 4525 మీసేవ కేంద్రాలు ఉన్నాయి. అయితే వీటిలో మూడు వేల వరకు పట్టణ, నగర ప్రాంతాల్లోనే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో తక్కువగా ఉన్నాయి. పన్నెండు వేలకుపైగా పంచాయతీలు ఉంటే.. వెయ్యి గ్రామాల్లోనే మీ సేవ కేంద్రాలున్నాయి. ఈ సేవ కేంద్రాలు అందుబాటులో లేకపోవడం వల్ల చిన్న పనులకు కూడా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని గమనించిన తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాలకు వీటిని కేటాయించాలని నిర్ణయించింది. గ్రామాల్లో మీ సేవ కేంద్రాలు పెట్టుకునేందుకు స్వయం సహాయ సంఘాలకు రెండున్నర లక్షల వరకూ రుణం మంజూరు చేయనున్నారు. ఈ ధనంతో ఈ సేవ కేంద్రాలకు అవసరమైన సాంకేతిక పరికరాలను కేటాయిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోనే ఏర్పాటు చేస్తారు కాబట్టి.. ఆ కేంద్రాలకు అవసరమైన స్థలం కూడా




ప్రభుత్వ భవనాలలోనే లభ్యతను బట్టి కేటాయించే అవకాశం ఉంది. ఇంటర్ పాసైన వారిని ఆపరేటర్లుగా పని చేసేందుకు శిక్షణ ఇప్పిస్తారు. మీ సేవ అధికారుల పర్యవేక్షణలో ఇవి పని చేస్తాయి. మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు ముందుకొచ్చే సంఘాలను ఎంపిక చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం తాజాగా ఆదేశించింది. ఆగస్టు 15నాటికి గ్రామాల్లో మీసేవ కేంద్రాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. మహిళల అభ్యున్నతికి రేవంత్ సర్కార్ పలు కార్యక్రమాలు చేపడుతోంది. ఇటీవల మహిళాశక్తి క్యాంటీన్లను కూడా ప్రారంభించారు. నే ఎస్‌హెచ్‌జీ సభ్యులతో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయిస్తున్నారు. వరంగల్ పర్యటనలో రేవంత్ రెడ్డి మహిళా శక్తి క్యాంటిన్లను ప్రారంభించారు. మహిళా సంఘాలకు అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రేవంత్ సర్కార్ క్యాంటీన్ విస్తీర్ణంకు అనుగుణంగా ఒక్కోదాంట్లో ఐదు నుంచి 20 మంది సభ్యులు పనిచేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఆసక్తి, కష్టపడే తత్వం కలి గిన 50 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులను ఎంపిక చేశారు. శిక్షణ కూడా ఇచ్చారు. ఇప్పుడు మీ సేవ కేంద్రాలను కూడా మహిళా సంఘాలకు కేటాయిస్తూండటంతో.. మహిళలు పెద్ద ఎత్తున ఆర్థికంగా నిలబడే అవకాశం కలుగుతోంది.

## పోడు సమస్యను పరిష్కరించండి



తరంగాలు-ఆసిఫాబాద్,

బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన పోడు రైతులు శుక్రవారం సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావి శ్రీనివాస్ ని కలిశారు. దశాబ్దాలుగా తాము సాగు చేస్తున్న పోడు భూమిలో ఫారెస్ట్ అధికారులు తమ స్వాధీనంలో తీసుకుంటామంటూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని రైతులు రావి శ్రీనివాస్ ను కోరారు.

## ఇంటర్ ప్రవేశాలు జూలై31 వరకు పొడిగింపు

(మొదటి తరువాయి)

తెలిపారు. శుక్రవారం టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సప్లిమెంటరీ ఫలితాల్లో పాసైన విద్యార్థుల కోసం ఫస్టియర్‌లో ప్రవేశాల గడువును పొడిగించారు. ఇక ఇంటర్‌లో ప్రవేశం తీసుకోవాలనుకునే విద్యార్థులు ఇంటర్నెట్ మార్క్స్ మెమో, ఆధార్ కార్డు తప్పనిసరిగా దరఖాస్తుకు జతపరచాలి. ప్రొవిజినల్ అడ్మిషన్ పూర్తయిన తర్వాత కచ్చితంగా ఒరిజినల్ మెమోతో పాటు టీసీ సమర్పించాల్సి ఉంటుంది. ఇక ఇంటర్మీడియట్ బోర్డు చేత గుర్తింపు పొందిన కాలేజీల జాబితాను ఇంటర్మీడియట్ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఆ జాబితా ఆధారంగా అడ్మిషన్లు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## గ్రామాలకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి




తరంగాలు-ఆసిఫాబాద్,

తిర్యాణి మండలం ఉల్లిపిట్ట డిర్లి, జెండగుడ గ్రామాలను డివైఎఫ్ఐ బృందం శుక్రవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టికనంద్ మాట్లాడుతూ డోర్లి గ్రామం సమీపంలో ఉన్న వాగు పై నూతనంగా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చెయ్యాలని అన్నారు. వర్షం పడితే బిర్జి పై నుండి నీళ్ళు ప్రవహిస్తున్నాయాని దీంతో ఉల్లిపిట్ట ప్రజలు, తిర్యనీ మండల ప్రజలు జిల్లా కేంద్రానికి రావాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు.

## కస్తూరిబా జూనియర్ కళాశాల ప్రారంభోత్సవానికి మంత్రి సీతక్క



తరంగాలు-ఆసిఫాబాద్,

జిల్లా కేంద్రంలో మంత్రి శ్రీమతి అనుసూర్య సీతక్క పర్యటన ఏర్పాట్లను ఆసిఫాబాద్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాదరావు శుక్రవారం పరిశీలించారు. కొమురం భీం జిల్లా సిర్పూర్ యు మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పంచాయతీరాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనుసూయ సీతక్క ఆదివారం రోజు పర్యటించనున్నారు. దీనికి సంబంధించిన అధికారులకు సమాచారం అందించి ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

# ప్రజాపాలనలో ఇంతటి నిర్బంధమా?

(మొదటి తరువాయి)

పలుకుతూ ప్రతిపక్ష నాయకులపై ఈ అంక్షలు ఎందుకు అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా ఏనుగుల రాకేశ్ రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. రాకేశ్ రెడ్డి సహా 40 మంది మంది ముఖ్య కార్యకర్తల నిర్బంధించారు. దీంతో ప్రభుత్వం తీరుపై రాకేశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలల పాలనకే ఇంత అభద్రతాభావమా.. ఇంతటి అరాచకమా? అని ఏనుగుల రాకేశ్‌రెడ్డి మండిపడ్డారు. తమకు కొట్లాడటం కొత్తకాదని తెలిపారు. కేవలం నిర్మాణాత్మక సూచనలను ప్రజల కోణంలో విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సహా సగం కేబినెట్, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఓ ప్రైవేటు హాస్పిటల్ ఓపెనింగ్ కోసం ఎగవేసుకుని వస్తున్నారని.. అయినప్పటికీ వరంగల్‌కు సీఎం వస్తున్నాడన్న వాతావరణమే ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో తన ప్రెస్ మీట్ తర్వాతే సీఎం పర్యటనలో మార్పులు వచ్చాయని ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రశ్నించేదాక సీఎం హోదాలో ఎలా పర్యటించాలో ఆయనకు తెలియడం లేదని ఎద్దేవా చేశారు. కాకతీయ కళాతోరణాన్ని అధికారిక చిహ్నం నుంచి తొలగించడంపై ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకతీయ కళా తోరణం రాచరిక దర్పం అన్న వ్యాఖ్యలు ఓరుగల్లు ప్రజలను తీవ్రంగా బాధించాయని ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. కాబట్టి, సీఎం రేవంత్ రెడ్డి ఆ మాటలు వెనక్కి తీసుకొని, ఓరుగల్లు ప్రజలకు బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ దాటేలోగా కాకతీయ తోరణం తొలగింపుపై స్పష్టత ఇవ్వాలన్నారు. లేకపోతే, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులంతా రేవంత్ రెడ్డి ఇంటిముందు టెంటు వేసుకొని ధర్నా చేయాలని సూచించారు. లేదంటే మీ క్యాంప్ ఆఫీస్‌ల ముందు ప్రజలు కుర్చుకుంటారని చెప్పారు. కడుపు మీద కొట్టినా ఓర్చుకుంటాం. కానీ, మా ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు

## ఘనంగా సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం

(మొదటి తరువాయి)

పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమానికి, బీఆర్ఎస్ పార్టీకి అందించిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ మలివిడత ఉద్యమంలో ఆటాపాటా తీసుకొచ్చిన చైతన్యం అంతాఇంతా కాదు. పాట లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదు. అయితే ఆ ఉద్యమానికే గొంతుకగా నిలిచిందో స్వరం. తెలంగాణ పల్లెలను ఏకం చేసి ఉద్యమం వైపు మళ్లించిన 'ధూం ధాం'లో గర్జించిందీ ఆ స్వరమే. పదునైన ఆ కంఠం ఓ ఉప్పెనగా మారి పరమశివున్నే ప్రశ్నించింది. గజ్జె కట్టి ఆడిపాడి.. ఢిల్లీ పీఠాన్నే కదిలించింది. ఆ స్వరం ఎవరిదో కాదు, మలి దశ ఉద్యమంలో నాలుగున్నర కోట్ల ప్రజల్లో ఉద్యమ కాంక్షను రగిలించిన సాయిచంద్‌ది. విద్యార్థి ఉద్యమమైనా, సామాజిక చైతన్య వేదిక అయినా, మలి దశ ఉద్యమమైనా.. వేదిక ఏదైనా సరే పాటే సాయిచంద్ ఆయుధం. ఆయన పాటందుకుంటే ప్రత్యర్థుల గుండెల్లో ప్రశ్నల సునామీ పుట్టేది. 'మేం చెప్పులు కుట్టనిదే మీ కాలు బయటకెళ్లదు.. మా దప్పులు లేనిది మీ శవం కాటికెళ్లదు.. ఎవ్వడు జెప్పిండుర మేం తక్కువ జాతోల్లం అని' అంటూ సమాజంలో జరుగుతున్న దురాచారాలపై ఆయుధం ఎక్కుపెట్టిన సాయిచంద్ సామాజిక చైతన్యాన్ని రగిలించారు. అంతేకాదు, 'రాతిబొమ్మల్లోన కొలువైన శివుడా రక్తబంధం విలువ నీకు తెలవదురా' అంటూ నాడు ఉద్యమంలో ఆయన పాడిన పాట యావత్ తెలంగాణను ఉద్యమం దిశగా నడిపించింది. నాడు ఉద్యమ రథసారథి కేసీఆర్ ఎక్కడికెళ్లినా అక్కడికి సాయిచంద్ వెళ్లేవారు. ధూం ధాంలో కాలికి గజ్జె కట్టి ఆడిపాడే సాయిచంద్ అందరిలో తన ఆటపాటతో ఉద్యమ కాంక్షను రగిలించేవారు. అతడు పాట పాడితే సబ్బండవర్గాలు లయబద్ధంగా ఆడేవి. అతడు గజ్జె కట్టి ఆడితే ముల్లోకాలు ఊగేవి. అతడి గొంతులో అంతటి మాధుర్యం ఉండేది. అతని ఆటలో ఎంతటి మహత్తు ఉందో తెలియదు కానీ, ఊరూవాడా సయ్యాటలాడేవి. ధూం ధాం, అలయ్ బలయ్.. వేదిక ఏదైనా ఉండనీ, అక్కడ సాయిచంద్ ఉండాల్సిందే. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తనదైన శైలిలో పాట ద్వారా ప్రజలకు చాటిచెప్పిన సాయిచంద్.. తెలంగాణ ఎందుకు రావాలో ఘంటాపథంగా వివరించేవారు. అసలు ఒక్క మాటలో చెప్పాలంటే నాటి ఉద్యమానికి పాటలతో ఊపిరులూదారు. తెలంగాణ సమాజాన్ని జాగృతపరిచారు. మహోన్నతమైన బాధ్యతను తలకెత్తుకొని గానమై గర్జించారు.

## కాంగ్రెస్ అభివృద్ధిలో కీలక భూమిక

(మొదటి తరువాయి)

అందించారన్నారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ రాజకీయ నేతలెందరికో ఆదర్శంగా నిలిచారని స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ, కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంలో ఆయన తన ప్రత్యేక ముద్రను చాటుకున్నారని గుర్తుచేసుకున్నారు. డీ శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని తెలుగు రాష్ట్రాల్లో విస్తరింప జేసిన కీలక నేతల్లో డీ.శ్రీనివాస్ ఒకరని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. డీఎస్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. పీసీసీ అధ్యక్షుడిగా డీఎస్ సేవలు గుర్తు చేసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్?, వారి కుటుంబసభ్యులకు భగవంతుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఆయన భౌతికకాయానికి నివాళు లర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పని చేసిన డీఎస్ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారని అభిప్రాయపడ్డారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ రాజకీయ నేతలెందరికో ఆదర్శంగా నిలిచారని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. డీఎస్ మృతిపట్ల మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంతాపం వ్యక్తంచేశారు. డీఎస్ పార్థివదేహానికి మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి నివాళులు అర్పించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి డి.శ్రీనివాస్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, డీఎస్ గొప్ప నాయకునిగా ఎదిగారని కొనియాడారు. సామాన్య స్థాయి నుంచి పీసీసీ అధ్యక్షుడు, మంత్రిగా పని చేసే స్థాయికి ఆయన ఎదిగారని గుర్తు చేశారు. డీఎస్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు సుఖేందర్ రెడ్డి తెలిపారు. సీనియర్ నేత, మాజీ మంత్రి డీ.శ్రీనివాస్ మృతిపట్ల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విచారం వ్యక్తంచేశారు. వారి సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజాసేవకు అంకితమయ్యారని చెప్పారు. 2004-2009లో అసెంబ్లీలో వారందించిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని, బీజేపీ ఎంపీ అరవింద్, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ

# మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన

**-అఖిల భారత రైతు సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా**
**-ఆర్డిఓ సంతకం ఫోర్జరీ చేసి లక్షలాది రూపాయలు డ్రా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**-ఏఐకేఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:** ఆర్డిఓ సంతకం ఫోర్జరీ చేసి లక్షలాది రూపాయలు డ్రా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐకేఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,ఆర్డీవోకి వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామరచర్ల మండలంలో థర్మల్ పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు మంజూరైన మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో చెక్ బుక్ దొంగతనంగా పక్కకు తీసి ఆర్డీవో సంతకాన్ని ఫోర్జరీ చేసి లక్షలాది రూపాయలు బ్యాంకులో నుండి డ్రా చేసిన వారిపై నేటి వరకు ఎలాంటి చర్య తీసుకోకపోవడం గమనార్హం అన్నారు.రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో చెక్కులు మాయమైనవి అంటే శిక్షణ అధికారి ప్రమేయం లేకుండా ఎలా జరుగుతుందని ప్రశ్నించారు...? మిర్యాలగూడ ఐడిబిఐ బ్యాంకుకు సంబంధించిన చెక్కుబుక్కును దొంగతనం చేసిన వారు మూడు చెక్కుల ద్వారా లక్షలాది రూపాయలు డ్రా చేసుకున్నారంటే ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న సెక్షన్ అధికారి ప్రమేయం ఉందని స్పష్టమవుతుందన్నారు. చెక్కులు ఆర్డిఓ సంతకం ఫోర్జరీ చేసిన వారి పేర్లు తెలిసిన వారి నుండి డబ్బులు రికవరీ చేయకుండా... వారిపై క్రిమినల్ కేసులు పెట్టకుండా తూతూ మంత్రంగా పై అధికారుల చర్యలు ఉండటం బాధాకరం అన్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగిన అధికారులు పట్టించుకోలేదన్నారు. అమాయకమైన రైతులకు న్యాయం చేయకుండా దళారులకు సెక్షన్ అధికారులు సహకరిస్తున్నారని ఆరోపించారు . మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న సెక్షన్ అధికారి అండదండలు అక్రమార్కులకు మెండుగా ఉన్నాయి కాబట్టే చెక్కులు ఫోర్జరీ చేసేందుకు అవకాశం ఉందన్నారు. నిజమైన రైతులకు డబ్బులు ఇవ్వకుండా పర్సంటేజ్ ఇచ్చిన వారికే చెక్కులు ఇస్తున్నారని మండిపడ్డారు. మొదటినుండి చెక్కులు ఇచ్చినవారు ఎలాంటి అర్హత గలవారు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కమిటీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చెక్కులు ఫ్రాడ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే జిల్లా కలెక్టర్ కి ,ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి కాశి వస్కుల సైదమ్మ, ధీరావత్ మోహన్ నాయక్ ,రామంజి జ్యోతి ,వస్కుల చంద్రకళ , సందీప్ ,తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులకు ఇచ్చిన మాట నిలుపుకోవడంలో విఫలమైన రేవంత్ రెడ్డి సర్కార్

**-టీటీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి పోగుల సైదులు గౌడ్.**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీనారా చంద్రబాబు నాయుడు ఆదర్శవంతులని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోగుల సైదులు గౌడ్ కొనియాడారు .తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను పెంచి, అమలు చేశారని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ ఇప్పటికే అమల్లో పెట్టకపోవడానికి గుర్తుచేశారు.ఏపీలో ఇటీవల అధికారం చేపట్టిన చంద్రబాబు కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి ఏప్రిల్ నుంచి పెన్షన్లను అమలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబును ఆదర్శంగా తీసుకోవాలని, సీఎం రేవంత్‌రెడ్డి కూడా తన మాటను నిలబెట్టుకోవాలని సూచించారు. వితంతు, వృద్ధాప్య, దివ్యాంగుల పెన్షన్లను తక్షణమే పెంచి, డిసెంబర్ నుంచే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతు, ఒంటరి మహిళలకు అందాల్సిన పెన్షన్లపై పోరాటం చేస్తామని తెలిపారు. వారి సంక్షేమానికి అడ్డుపడే ప్రభుత్వాన్ని కచ్చితంగా నిలదీస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెన్షన్‌దారులకు రేవంత్ సర్కారు 7 నెలలకు గానూ రూ.6,223 కోట్లు బాకీ పడిందని సైదులు గౌడ్ తెలిపారు. అన్నిరకాల పింఛన్లపై ప్రతి నెల రూ.889 కోట్లు అవుతుందని, ఆ లెక్కన లబ్ధిదారులకు రూ.6,223 కోట్లు అందాలని అంచనాగా వివరించారు. ఇచ్చిన హామీలను రేవంత్ వెంటనే అమలు చేయాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## డీఎస్ కి నివాళులర్పించిన ఎంపీ వద్దిరాజు



**తరంగాలు ప్రతినిధి/హైదారాబాద్:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని డీఎస్ నివాసానికి శనివారం మధ్యాహ్నం తన సన్నిహితులు సర్థార్ పుటం పురుషోత్తమ రావు,ఏనుగు రాజేందర్,ఆది విష్ణుమూర్తి, ఆకుల రజిత్, మరికల్ పోత సుధీర్ కుమార్,మాలి కరుణాకర్,ఊసా రఘులతో కలిసి వెళ్లి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులతో కలిసి డీఎస్ చిత్రపటానికి పూలు జల్లి నివాళు లర్పించారు,కుమారులు సంజయ్,అరవింద్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు,దివంగత నాయకుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## డాక్టరేట్ అందుకున్న ర్యాకల శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు , అభిమానులు , గ్రామస్తులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామానికి చెందిన ర్యాకల శ్రీనివాస్ గత కొంతకాలంగా ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి తమిళనాడు రాష్ట్రంలోని హొసూరుకి చెందిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ యూనివర్సిటీ ప్రతినిధుల చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న ర్యాకల శ్రీనివాస్. ఈ సందర్భంగా డాక్టరేట్ అందుకున్న ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి డాక్టరేట్ ను ప్రధానం చేసిన ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ యూనివర్సిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తాజ్ పూర్ గ్రామస్తులు , జిల్లా నాయకులు , అభిమానులు , శ్రేయోభిలాషులు , స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16,17వ డివిజన్ల పరిధిలోని వసంతాపూర్,ధర్మారం గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన రాపల్లి సత్యమ్మ,గట్టికొప్పుల ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో స్థానిక కార్పొరేటర్లు సుంకరి మనీషా-శివకుమార్, గద్దె బాబు ,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు తహాశీల్దార్ కార్యాలయం ముందు అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ ధర్నా



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శనివారం రోజు మండల పరిధిలోని గ్రామాలలోని అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆలేరు తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు.అనంతరం తహశీల్దార్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యావర్గ సభ్యులు చెక్క వెంకటేష్, మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యేకి మంత్రి పదవి రావాలని అన్నదానం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి పాదాల దగ్గర పయ్యావుల జానకి రాములు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి రావాలని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ అధ్యక్షులు బందరపు బిక్షపతి గౌడ్, ఎరుకల ఏమేందర్ గౌడ్ , టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, పన్నీర్ భరత్, ఎరుకల వెంకటేష్ గౌడ్, రాజేష్, హరీష్ , ములుగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవనాకి ఏర్పాట్లు






**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో త్వరలో ప్రారంభం కానున్న వనమహోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు చురుకుగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని కాలనీల్లో, గ్రామీణ క్రీడా మైదానంలలో, బంజర్భూములలో, చెరువులు, కుంట కట్టలపైన, గ్రామీణా రహదారులకు ఇరువైపులా చెట్లను నాటేందుకు ఉపాధిహామీ కూలీలతో గుంతలు తీసే పనులు చేపడుతున్నారు. ఆయా గ్రామాలలో ఈజిఎస్ సిబ్బంది పనులను పర్యవేక్షిస్తున్నారు. ఆయా గ్రామాలలో కొనసాగుతున్న వనమహోత్సవం కార్యక్రమానికి చేపట్టవలసిన పనులను ఈజిఎస్ ఏపిఓ బోడిగే రమేష్ శనివారం పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన వెంటనే మొక్కలు నాటటం జరుగుతుంది అని అన్నారు. వీరితోపాటు టీఏలు, ఏఫ్ఏలు పాల్గొన్నారు.

## కీ.శే కుసుమ జగదీష్ గారి చిత్ర పట్టం వద్ద నివాళులర్పించిన . మాజీ ఎమ్మెల్యే గండ్ర,జడ్పీ చైర్పర్సన్



**తరంగాలున్యూస్ ◌ భూపాలపల్లి** ములుగు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ స్వర్గీయ కుసుమ జగదీష్ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి స్వగ్రామం మల్లంపల్లి లో నిర్వహిస్తున్న ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపట్టం వద్ద నివాళులర్పించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు మరియు వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గారు

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# డి శ్రీనివాస్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

-తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ఎరుకల వెంకటేష్ గౌడ్



తరంగాలు ఆలేరు ఆర్సీ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి,మాజీ ఎంపీ డి. శ్రీనివాస్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ భావ జాలాన్ని తెలుగు రాష్ట్రాల్లో విస్తరింపజేసిన కీలక నేతల్లో డి. శ్రీనివాస్ ఒకరు అని స్మరించుకున్నారు. రాజకీయ దురందుడు, ఉన్నత విద్యావంతుడు, బడుగుల సంక్షేమం కోసం ఆయన కృషి చేశారని తెలిపారు. పార్టీలో వివిధ స్థాయిల్లో, సుదీర్ఘ కాలం పాటు ఆయన నాయకత్వంలో పనిచేసిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. డి శ్రీనివాస్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు, ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తున్నానన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పక్షోత్సవాలు



తరంగాలు ,ఆలేరు ,ఆర్సీ : జన సంఘ్ వ్యవస్థాపకులు, కాశ్మీర్ 370 ఆర్టికల్ ను మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న, ఏక్ దేశ్మే దో ప్రధాన్, దో నిషాన్ నహీ ఛలేగా అనే నినాదంతో పోరాడిన మాజీ కేంద్ర మంత్రి కీర్తిశేషులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ జూన్ 23 నుండి వారి వర్ధంతి జూలై 6 వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పక్షోత్సవల్లో భాగంగా “ఏక్ పెడ్ మా కే నామ్” శనివారం రోజు బిజెపి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి తల్లిదండ్రులు సుజాత, నర్సిరెడ్డిలతో కలిసి ఆత్మకూరు(ఎం)లోని వారి వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు నాగం సత్తిరెడ్డి, తిమ్మాపూరం గ్రామ పంచాయతీ తాజా మాజీ వార్డు మెంబర్ తోటకూరి సంధ్య మల్లేష్ యాదవ్,తోటకూరి కల్పన, తోల్పునూరి వాణి,దేవరాజు ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కన్నాయిగూడెం మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

-కలెక్టర్ ని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



తరంగాల ప్రతినిధి/కన్నాయిగూడెం పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడి రాంబాబు ఆధ్వర్యంలో కన్నాయిగూడెం మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాడి రాంబాబు మాట్లాడుతూ ములుగు జిల్లా లోని కన్నాయిగూడెం మండలం వెనుకబడిన ప్రాంతమని మా మండల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని రోడ్లు,పాఠశాలు, సైడ్ డ్రైనేజీ లు, వివిధ అభివృద్ధి పై ప్రత్యేక నిధులు కేటాయించి ప్రత్యేక చొరవ చూపించి అభివృద్ధి చేయాలనీ జిల్లా కలెక్టర్ కోరినట్లు తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తాటి రాజబాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి మెమో పొయిందని

## పోలీసులకు పిర్యాదు చేసిన మచ్చగిరి



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన తుంగ మచ్చగిరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నా వ్యక్తిగత పనుల నిమిత్తం భువనగిరి నుంచి ఆత్మకూరుకి ఆటోలో వస్తుండగా మార్గ మధ్యలో నా పదవ తరగతి మెమో పోయింది. ఎవరికైనా లభించిన యెడల దయచేసి ఈ నెంబర్ 9849670623 కి తెలపగలరని విజ్ఞప్తి చేశారు . పదవ తరగతి మెమో పోయిన సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని తెలిపారు. తనకు ఇవ్వలేని యెడల ఆత్మకూరు(ఎం)పోలీసు స్టేషన్ లో నైన ఇవ్వగలరని కోరుతున్నాను అని ఆయన అన్నారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహని కలిసిన ప్రభుత్వ బీర్ల ఐలయ్య




తరంగాలు ,ఆలేరు ఆర్సీ : తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

# ఉద్యోగ విరమణ సన్మాన ఉత్సాహం



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధి నిర్వహణ చేస్తున్న గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తెరా వెంకట్ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరైన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్ మొలుగురి సత్య లక్మి మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో విరమణ సహజ ప్రక్రియ అని ,ఇన్ని రోజులు పాఠాలు బోధించిన ప్రధానోపాధ్యాయులు ఇక విరమణ అనంతరం సమాజ సేవకు ఉపయోగపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి వెంకన్న, సిహెచ్ స్వామి ,డి రవి , ఎ వరప్రసాద్ , ఎ శ్రీనివాస చారి ,సిహెచ్ అనురాధ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం జలాల్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పెండెం నాగార్జున,గుర్రం శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ అసిస్టెంట్ తూముల వెంకటేశ్వరరావుల పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథిలకి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు.

# సింగరేణి ప్రైవేటీకరణను ఆపాలి

-అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

-విలేకరుల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి సింగరేణి ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వేలాది కుటుంబాలకు జీవనాధారంగా మారిన సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు. అలా చేస్తే వేలాది కార్మిక కుటుంబాలు వీధిన పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ ఆలోచనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారని ప్రజల అభిప్రాయాలను సేకరించకుండా ఏకపక్షంగా సింగరేణి కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నించడం సరైంది కాదన్నారు రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల అభిప్రాయాలను సేకరించాలని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపించి అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. పెట్టుబడిదారులకు వత్తాసు పలికే విధంగా ప్రధాని మోడీ విధానాలు ఉన్నాయని విమర్శించారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సింగరేణి కర్మాగారం ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. తక్షణమే ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నారీ ఐలయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, నాయకులు పగిడోజు రామ్మూర్తి, చిరుమల్ల బిక్షం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి

-తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎరుకల వెంకటేశ్ గౌడ్ కోరారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో సముచితస్థానం కల్పించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకత్వాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్. ఎరుకల హేమెంధర్ గౌడ్, యాదగిరిగుట్ట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బందారపు బిక్షపతి గౌడ్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నర్సింహ్మా గౌడ్,కలకుంట్ల శేఖర్,పన్నీర్ భరత్,గాలికార్ రాజేష్, బిట్టు హరీష్,కౌకుంట్ల బాల్ రెడ్డి,గుడ్ల నరేష్,ములుగు నరసింహ, పచ్చిమడ్ల మనోజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంగా పదవి విరమణ చేసిన పెండెం నాగార్జునకి

# శుభాకాంక్షలు తెలిపిన పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం కొరటికల్ గ్రామానికి చెందిన పెండెం నాగార్జున ఉద్యోగరీత్యా బొమ్మల రామారం మండల పరిధిలోని జలాల్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా సేవలు అందించి ఉద్యోగ విరమణ చేస్తున్న పెండెం నాగార్జునకి ఉద్యోగ విరమణ అభినందన సభలో ప్రముఖ పారిశ్రామిక వేత్త , ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తొర్ర విష్ణు వారిని మర్యాద పూర్వకంగా కలిసి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ ఎంతోమందికి విద్య బుద్ధులు నేర్పి ప్రయోజకులను చేసిన పెండెం నాగార్జున వారి మిగతా జీవితం కూడా విద్య వ్యవస్థకే అంకితం చేయాలని నేటి తరం యువతకు మంచి సలహాలు సూచనలు ఇస్తూ సంతోషంగా జీవితం గడపాలని కోరారు .

# మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జూలై 03 న నిర్వస్తున్నమని మండల పరిషత్ అధ్యక్షురాలు తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సమావేశం అనంతరం ఎంపీటీసీ సభ్యులు,జడ్పీటీసీ సభ్యుడి పదవి కాలం ముగింపు సందర్భంగా వారి అందరికీ ఘనంగా వీడ్కోలు సన్మానం కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో జూలై 3న ఉదయం 12 -30 గంటలకు నిర్వహిస్తున్నందున ఎంపీటీసీ జడ్పీటీసీ సభ్యులు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు సమయానికి హాజరై ఈ వీడ్కోలు సన్మానోత్సవం సమావేశమును విజయవంతం చేయాలని ఎంపీపీ మంగమ్మ కోరారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# రామానంద తీర్థ సంస్థసేవలనుసద్వినియోగం చేసుకోవాలి

**-డాక్టర్ ఎన్ విహారి కృష్ణ ట్రైనింగ్ అధికారి**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ సంస్థ అందిస్తున్న సాంకేతిక శిక్షణా పరిజ్ఞానాన్ని, నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని రామానంద తీర్థ ట్రేనింగ్ అధికారి డాక్టర్ ఎన్ విహారి కృష్ణ కోరారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లా లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సహకారంతో స్వామి రామానంద తీర్థ సంస్థలో 15 రకాల స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలు నడుస్తున్నాయని ఆయన అన్నారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన యువతీ యువకులు జులై 08 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. సుమారు 6 మాసాల పాటు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్ మరియు భోజన వసతి కల్పిస్తామని ఆయన తెలిపారు. శిక్షణ ముగిసిన వెంటనే ప్లేస్మెంట్ ఇచ్చి ఉపాధి అవకాశాలుకల్పిస్తామని ఆయన తెలిపారు. శిక్షణ పొందిన నిరుద్యోగ యువతీ యువకులు రూపాయలు 12 వేల నుండి 18 వేల వరకు వేతనం పొందవచ్చని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ ధీన్ దయాల్ ఉద్యోగ్ కౌన్సిల్ యోజన మరియు మేధా చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణలు పొందిన యువతీ యువకులు ఉపాధి అవకాశాలను మెరుగుపరుచు కోవాలని ఆయన సూచించారు. సాయి యాదాద్రి సేవాశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు దెబ్బడి అశోక్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న యువతీ యువకులను చైతన్యం చేసి, రామానంద తీర్థ ఆద్వర్యంలో ఇస్తున్న ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణ పరిజ్ఞానాన్ని విస్తృత పరుస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా డైరెక్టర్ కొడారి వెంకటేష్, రామానంద తీర్థ మీడియా ఇంచార్జీ వై.ఎస్ చక్రవర్తి, ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, యాదాద్రి సేవాశ్రమం డైరెక్టర్లు లింగం, రాజశేఖర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ,ప్రైవేట్ హాస్టల్స్ పై ప్రభుత్వం టాస్క్ ఫోర్స్ కమిటీ నీ ఏర్పాటు చేయాలి,టీ ఎస్ ఎస్ ఏ డిమాండ్.

**-విద్యార్థులకు హాస్టల్స్ లో నాణ్యమైన ఆహారం పెట్టాలి తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్,**



**తరంగాలు/హైదరాబాద్**
తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హాస్టల్లో కాకుండా ప్రైవేటు విద్యాసంస్థలు నిర్వహిస్తున్న హాస్టల్లో కూడా లక్షలాది రూపాయలు పే చేస్తూ విద్యార్థులు చదువుకుంటున్న వైనం ఈరోజు రాష్ట్రంలో జరుగుతుంది కాబట్టి ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ హాస్టల్స్ కూడా పట్టించుకోని వైనం రాష్ట్రంలో కనిపిస్తుంది. అదేవిధంగా ప్రభుత్వ హాస్టల్స్ ను కూడా వారు చెక్ చేసి ప్రైవేటు హాస్టల్స్ లో లక్షలాది రూపాయలు కడుతూ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు సక్రమమైన ఆహారం అందుతున్నదా లేదా అనేది ఫుడ్ సేఫ్టీ అధికారులు కానీ రాష్ట్ర యంత్రాంగం గాని జిల్లా యంత్రాంగం గాని దృష్టి పెడితే విద్యార్థులకు న్యాయం జరిగే పరిస్థితి ఉంటుందని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మహేశ్, సత్యం ఈ సందర్భంగా తెలిపినారు అదేవిధంగా రాష్ట్రంలో కుప్పలు తేప్పలుగా పెరిగిపోతున్న ప్రైవేటు స్కూల్లు కాలేజీలు ఎలాంటి పర్మిషన్స్ లేకుండానే స్కూలు హాస్టల్స్ కాలేజీ హాస్టల్స్ ని పెడుతున్నారు కాబట్టి వీటిపై కూడా ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా టిఎస్ఎస్ఏ నాయకులు పేర్కొన్నారు హాస్టల్లో ఉండే విద్యార్థులు లక్షలాది రూపాయలు ఫీజులు కడుతూ సరైన ఆహారం అందక చాలా ఇబ్బందులు పలు అవుతున్నారని తల్లిదండ్రుల పేర్కొంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కాలేజీలో కూడా అధికారులు ఆహారం విధానాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు న్యాయం చేసే దిశగా చర్యలు చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా కూడా ఒక టాస్ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్ చేస్తుంది,

## ఒక్కరోజు శిక్షణ తరగతులను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కోర్టులో శనివారం ఒకరోజు శిక్షణ తరగతులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే జయరాజుప్రారంభించడంజరిగింది .అనంతరం ఐలు రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూన్యాయవాదులు నిరంతర విద్యార్థిగా ఉండాలని చట్టాల పట్ల నిరంతరం అవగాహన చేసుకోవడంఅవసరమని ఆయన అన్నారు కొత్త చట్టాలలో కొన్ని చేరుపుమార్పులుఅవసరమని ఆ విధమైన దిశగా ప్రభుత్వం ఆలస్యం చేయాలని వారు అన్నారు క్లాసులు హాజరైన సభ్యులందరికీ మూడు కొత్త చట్టాల బుక్కును రాపోలు భాస్కర్ తల్లిస్మారకార్థం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బురి హరినాథ్ ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి నాగారం అంజయ్య,రాపోలు భాస్కర్,ఆలేరు ప్రెసిడెంట్ జూకంటి రవీందర్,ఎండి రహీం, శ్రీకాంత్,గోదా వెంకటేశ్వర్లు,బార్ ఉపాధ్యక్షులు కలకుంట్ల జయ కృష్ణ,ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువు సోమయ్య, పాల్వంచజగతయ్య,తడక మోహన్,బోల్లపెల్లి కుమార్ చింతల విజయభాస్కర్ రెడ్డి,ఎండి నిహాల్, బొట్టు వెంకటేశం, మేడబోయిన దాసు, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన

**-ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:**
వరంగల్, హన్మకొండ జిల్లా పర్యటనలో భాగంగా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ పరిశీలనకు వచ్చిన తెలంగాణ పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డకి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టెక్స్ టైల్ పార్క్ ఆవరణలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ మల్టి స్పెషలిటీ ఆపత్రి నిర్మాణ పనులను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండ సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు తదితరులు ఉన్నారు.

## పులిగిల్ల మీదుగా బస్సునుపునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన డిపో మేనేజర్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి గత కొన్నాళ్లుగా భువనగిరి టు పులిగిల్ల మీదుగా వలిగొండకు బస్సు చేరుకునేది కానీ కొన్ని కారణాలవల్ల ఆ బస్సు సర్వీసు రద్దుకావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దానితో అట్టి పరిస్థితిని గమనించి కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ పాశం స్వామి యాదగిరిగుట్ట డిపో మేనేజర్ తో మాట్లాడి ఆ బస్సును పునరుద్ధరించవలసిందిగా వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ విషయంపై పరిశీలించిన డిపో మేనేజర్ స్పందించి రెండు మూడు రోజులలో బస్సును పంపిస్తామని హామీ ఇచ్చారు తదుపరి నైట్ హాల్ట్ బస్సులు కూడా తిరిగిపునరుద్ధరిస్తామని డిపో మేనేజర్ తెలియజేశారని జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ పాశం స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

## జూలై ఒకటో తేదీన పీఎసీఎస్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్( ఎం) మండలం పీఏసీఎస్ అధ్యక్షుడు జిల్లాల శేఖర్ రెడ్డి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో మండలంలోని పీఏసీఎస్ సభ్యులకు తెలియ పర్చు విషయం ఏమనగా ప్రభుత్వం ఆదేశం మేరకు "ప్రతేక సర్వసభ్య సమావేశం "తేదీ: 1-7-2024 సోమవారం రోజున మధ్యాహ్నం 2.00గంటలకు సంఘ ఆవరణలో ఏర్పాటు చేయనైనది. అజెండా అంశం రైతు బందు గురించి సలహాలు సూచనలు ఇచ్చుట గురించి. కావున మండలంలోని సభ్యులు సకాలమునకు హాజరై తమతమ సూచనలు సలహాలు అందించవలసినదిగా కోరుచున్నామని పీఏసీఎస్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి సభ్యులను కోరారు.

## వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ ఉద్యమ గాయకుడు, మాజీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన ఆలేరు మాజీ ప్రభుత్వ విప్ తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 3వార్డుకు చెందిన బూడిద ఇస్తారి ఇటీవల మృతిచెందారు. శనివారం రోజున వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పిస్తూ మృతుడి కుటుంబానికి 5000/-ల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన యాదగిరిగుట్ట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పాపట్ల నరహరి. వారితోపాటు బూడిద స్వామి, మోత్కుపల్లి భాస్కర్, ఆకారపు లక్ష్మీనారాయణ, ఇటుకల గణేష్ పాల్గొన్నారు.

## చెరువు కాల్వను పూడ్చిన వారిపై చర్యలు తీసుకోవాలి





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఎన్నో ఏళ్ల క్రితం వీర్ల చెరువు కింద బీసీ బాయ్స్ హాస్టల్ నుండి మారెమ్మ గుడి వరకు చెరువు కాల్వ ఉన్నది అన్న విషయం అందరికీ తెలిసిందే దాని ద్వారా గొలుసు కట్టు చెరువులు అయిన కొత్త చెరువు మరియు బూత్ కుంట నీళ్ళతో నిండడం వాటి కింద వందల ఎకరాల భూమి సాగు అవుతుండగా కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ స్వార్థ ప్రయోజనాల (వెంచర్) కోసం చెరువు కాల్వను పూడ్చడం జరిగింది అని అది పూడ్చడం వలన గొలుసు కట్టు చెరువులు నీళ్ళు లేక ఆయకట్టు రైతులు నష్టపోవాల్సి వస్తుందని సంబంధిత ఇరిగేషన్ అధికారులు , ప్రజా ప్రతినిధులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి అని స్థానిక రైతులు పోతగాని మల్లేశం గౌడ్, మక్తాల హుస్సేన్ గౌడ్, గూడపూరి స్వామి, కోరే బీరయ్య, కోరే అశోక్, కల్వల రాములు, బండ శివాజీ, లోడి జనార్ధన్ గౌడ్, లోడి పెంటయ్య గౌడ్, మధు,తదితరులు కోరుతున్నారు.

బి ఎల్ ఆర్ ఆరోగ్య రక్ష వాహనం

## గర్భిణీ స్త్రీల శ్రీరామరక్ష -బి ఎల్ ఆర్ బ్రదర్స్




తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామానికి చెందిన గర్భిణీ మహిళ ప్రియాంక మరియు తకెళ్ళపాడు గ్రామానికి చెందిన ధనమ్మ మరియు అడవిదేవుల పల్లి మండలం బంగారికుంట తండా గ్రామానికి చెందిన లివసంత వారి కుటుంబ సభ్యులను మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రి నుంచి బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆరోగ్య రక్ష వాహనంలో సురక్షితంగా వారి స్వగృహానికి తీసుకెళ్లడం జరిగింది.. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బీఎల్ఆర్ ఏర్పాటు చేసిన ఈ ఆరోగ్య రక్ష అంబులెన్స్ ద్వారా ఎంతోమంది పేదింటి ఆడపడుచులకు అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుంది అని కృతజ్ఞతలు తెలిపారు

బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆరోగ్య రక్ష

సెల్: 8282827777

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో మాజీ ఎంపిపి, మాజీ సర్పంచ్ నుచ్చు నాగమణి నుచ్చు రమేష్ యాదవ్ దంపతుల ఏకైక కుమారుడు నుచ్చు ఉపేందర్ యాదవ్ 38 అనారోగ్యంతో బాధ పడుతు శనివారం నాడు మృతి చెందగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న మృత దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని తల్లి తండ్రిని ఓదార్చి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ ,నాయకులు,గ్రామస్థులు మల్లేశం,భాస్కర్,కరుణాకర్,బాలకృష్ణ,కిషన్,తదితరులు ఉన్నారు.

## అరూర్ పాల సంఘం చైర్మన్ గా రెబ్బసు సత్యనారాయణ




తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ పాల సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రెబ్బసుసత్యనారాయణ గెలుపొందడం జరిగింది.అదేవిధంగా డైరెక్టర్లుగా పెద్దింటి మురళీధర్ రెడ్డి బోగారం చంద్రయ్య గొడ్డెట్టి కిష్టయ్య చాడ అందాలు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు,ఈ సందర్భంగా చైర్మన్ రెబ్బసు సత్యనారాయణను డైరెక్టర్లను ఘనంగా సన్మానించడం జరిగింది.చైర్మన్ గా ఎన్నికైన రెబ్బసు సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు చిట్టెడి జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు నరసింహారెడ్డి ఓ బి సి మండల అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి మత్స్య కార్మిక సంఘం మండల అధ్యక్షులు బండి రవి గీత కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ మాజీ సర్పంచ్ చెమ్మయ్య మాజీ ఎంపీటీసీలు చంద్రయ్య బైకాన్ని ముత్యాలు గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండారు మహిపాల్ రెడ్డి మండల నాయకులు ఆవులసత్యనారాయణ నిమ్మల స్వామి మైపాల్ సంతోష్ బత్తిని వెంకటేష్ బోగారం భూపాల్ బై కాని మల్లేశం వల్లపు హరికృష్ణ మారగోని శ్రీను చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ధరణి దరఖాస్తుల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు.చెప్పట్టాలి.

**-సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ ఆదేశాలు.**





తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి

లిపెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమీషనర్జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్లైన్లో అప్డేట్ చేసి డిస్పోజ్ చేయాలని అన్నారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లో పూర్తి చేసి ఆన్లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులు డిస్పోజ్ చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్ డి ఓ లు మధు, దామోదర రావు, తహసీల్దార్ లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఐక్యత సంక్షేమమే ధ్యేయం

**-నగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా గెలిపించండి. సేవ చేసుకుంటా**
**-విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ పెనుగొండ ఉపేందర్ రావు**




తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

పేద, ధనిక తేడా లేకుండా ఖమ్మం నగరంలో ఆర్యవైశ్యుల ఐక్యత సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని,ఖమ్మం వాసవి గార్డెన్ లో జరిగే ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ కౌన్సిలర్, మాజీ నగర అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావు నగర ఆర్యవైశ్యులకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెనుగొండ ఉపేందర్ రావు మాట్లాడుతూ... ఖమ్మం నగరంలో ఎంతోమంది పేద, మధ్యతరగతి ఆర్యవైశ్యులు ఉన్నారని అనేక సమస్యలతో జీవనం కొనసాగిస్తున్న వారిని ఐక్యం చేసి వారి సంక్షేమాభివృద్దే ధ్యేయంగా పాటుపడుతానని అన్నారు. 2015 నుండి 17 వరకు తాను ఆర్యవైశ్య సంఘం నగర అధ్యక్షునిగా పనిచేసిన సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. అందులో 12 వేల మందికి 'కార్తీకమాస వన సమారాధన, 220 మందికి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము, గాంధీ జయంతికి అన్నదాన కార్యక్రమం,పేద ఆర్యవైశ్య పిల్లలకు స్కాలర్ షిప్ లు, బూట్లు,డ్రెస్సులు,టైలు,నోటు పుస్తకాలు, బ్యాడ్జీలు, ఫ్యాడ్ లు ఉచితంగా ఏర్పాటు చేశానని గుర్తు చేశారు. ఆదివారం జరిగే నగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికల్లో బ్యాలెట్ నెంబర్ 2 పై ఓటువేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆర్యవైశ్యులను మరొక్కసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేన్ మార్కెట్ కమిటీ సభ్యులు కందిబండ నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క పర్యటన

**-ఖమ్మంలో ప్రయివేటు ఆసుపత్రిని ప్రారంభించనున్న డిప్యూటి సీఎం**
**-మధిర నియోజకవర్గంలోని చింతకానిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

తెలంగాణ డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదివారం ఖమ్మంలో జిల్లాలో పర్యటించనున్నారు. హైద్రాబాద్ ప్రజాభవన్ నుంచి ఉదయం 7గంటలకు రోడ్డు మార్గాన ఖమ్మంకు బయలుదేరుతారు. ఖమ్మంకు చేరుకునే డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా అధికార యంత్రాగం,పార్టీ జిల్లా నాయకులు,శ్రేణులు స్వాగతం పలుకుతారు.ఉదయం 11గంటలకు ఆర్సిఎం చర్చ్ ఎదురుగా స్థంబాద్రి హస్పిటల్ను ప్రారంభిస్తారు. ఆక్కడి నుంచి చింతకాని మండలం గాంధినగర్ కు చేరుకొని రూ.175లక్షలతో గాంధినగర్ నుంచి బొప్పారం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆతరువాత మధిర మండలం వంగవీడు గ్రామానికి మధ్యాహ్నం 1.15గంటలకు చేరుకుంటారు.రూ.30 కోట్లతో బోనకల్లు-అల్లపాడు-వంగవీడు బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. మధిర క్యాంపు కార్యాలయానికి మధ్యాహ్నం 2గంటలకు చేరుకుంటారు. భోజన విరామం ఆనంతరం మధ్యాహ్నం 3గంటలకు మధిర మండలం చిలుకూరు గ్రామంలోని శివాలయం వద్ద రూ.70లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.రూ.285లక్షలతో చిలుకూరు నుంచి దొడ్డదేవరపాడు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.తరువాత మధిర మండలం మర్లపాడు గ్రామానికి చేరుకుంటారు. రూ. 275 లక్షలతో మర్లపాడు నుంచి పెనుగొలను-సిద్దినేని గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్తాపన చేస్తారు. ఆతరువాత మాటూరు గ్రామానికి చేరుకొని రూ.500లక్షలతో మాటూరు నుంచి ముస్లీం కాలనీ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఆనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో పాల్గొంటారు.ఆతరువాత రాత్రికి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడే బస చేస్తారు. సోమవారం ఉదయం 7గంటలకు మధిర క్యాంపు కార్యాలయం నుంచి హైద్రాబాద్కు తిరుగు ప్రయాణం అవుతారు.

## రఘునాధపురం ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ ను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం

**-అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం



ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తప్పదని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. కలెక్టరేట్ లో సూపరింటెండెంట్ లు చెన్నాప్రగడ సత్యనారాయణ, డి. తిరుమలాచారి, హౌజింగ్ ఏఇ జి. శోభన్ బాబు లు పదవీవిరమణ పొందుతున్న సందర్భంగా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పదవీ విరమణ పొందిన వారిని సన్మానించారు. అనంతరం మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, తమ ఉద్యోగంలో చాలా గుర్తింపు తెచ్చుకుని అంకితభావంతో పని చేశారని తెలిపారు. పదవీవిరమణ పొందుతున్న ప్రతి ఒక్కరూ పదవీవిరమణ తరువాత జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ ఎ.ఓ. అరుణ, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, వెంకన్న అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాదాన్ని చైతన్యవంతంతో తిప్పికొట్టాలి

**-సింగరేణి బొగ్గు గనుల వేలం పాటను ఆపాలి**
**-కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలని ప్రైవేటీకరణను ఆపాలి**
**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఎం సుబ్బారావు పిలుపు**
**-ప్రారంభమైన సిపిఎం త్రీ టౌన్ రాజకీయ శిక్షణ తరగతులు**




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టిన మరుక్షణమే సింగరేణి బొగ్గు గనులని ప్రైవేటు వారికి అప్పజెప్పాలని కుట్రతో బొగ్గు గనులను వేలంపాట వేయాలని చూస్తుంది దీని వలన యావత్ ప్రజానీకం తీవ్ర నష్టపోయి ప్రమాదం ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యారా శ్రీకాంత్ ఆరోపించారు. స్థానిక త్రీ టౌన్ లో బోసు బొమ్మ సెంటర్లో సిపిఎం త్రీ టౌన్ రాజకీయ శిక్షణ తరగతులను మొదటగా సిపిఎం జెండా ను ఆవిష్కరణ చేసి క్లాసులని ప్రారంభం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేయడం లేదని పెట్టుబడిదారుల కోసమే పని చేస్తుందని ఆరోపించారు బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద రానున్న కాలంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని దీనిలో ప్రజలందరూ పాల్గొనాలని కోరారు అనంతరం సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తూ వర్తమాన రాజకీయాలు క్లాసును సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సుబ్బారావు బోధించారు అనంతరం ఏం సుబ్బారావు మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఆరోపించారు. ధరలు రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్నాయని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని మతోన్మాద దాడులు పెరుగుతున్నాయని తెలిపారు. వీటన్నిటినీ ప్రజలు అర్థం చేసుకొని సిపిఎం నిర్వహించే పోరాటంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం రెండో క్లాస్ మతోన్మాదం క్లాస్ ని సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి బోధించారు. దేశంలో మతోన్మాదం రోజురోజుకి పెరుగుతుందని ఆరోపించారు. నిరుద్యోగం ఉద్యోగం వైద్యం అన్నిటిని కేంద్ర ప్రభుత్వం పక్కనపెట్టి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని తెలిపారు. క్లాసుల్లో సిపిఎం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజనేపల్లి శ్రీనివాసరావు, బండారు యాకయ్య, 35వ డివిజన్ కార్పొరేటర్ వెల్లంపల్లి వెంకట్రావు, బండారు వీరబాబు, ఎస్ కే సైదులు, పత్తిపాక నాగ సులోచన, శీలం వీరబాబు, త్రీ టౌన్ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, మొత్తం 250 మంది ప్రతినిధులు క్లాసులకు హాజరైనారు.

# ఆపరేషన్ ముస్కాన్-10 నిర్వహణపై సమీక్ష






తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : బాలకార్మికులు లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై వుందని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ వి.అశోక్ కుమార్ అన్నారు. జులై 1 నుండి 31 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమంలో భాగంగా అడిషనల్ డీజీపీ శ్రీమతి శిఖా గోయెల్ (ఉమెన్ సేఫ్టీ వింగ్)ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాల పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్, తదితర అధికారులతో సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాల వారిగా తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారి తల్లితండ్రుల వద్దకు చేర్పించడం, అనాధలకు పునరావాసం కల్పించేందుకై ఆపరేషన్ ముస్కాన్ పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యా, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, స్వచ్ఛంద సంస్థలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీల భాగస్వామ్యంతో సమన్వయంతో ముందుకు సాగుతుందన్నారు. తప్పిపోయిన చిన్నారుల కోసం అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లు, బస్టాండ్ లను, జనసామర్థ్యం కలిగిన జంక్షన్లు, చౌరస్తాలు, నిర్మాణ స్థలాలు, హోటళ్లు, బ్రిడ్జిలు, ఫ్లైఓవర్లను తనిఖీ చేయాలని అన్నారు. ఇందుకుగాను ప్రతీ డివిజన్ లో ఒక ఎస్.ఐ, నలుగురు పోలీస్ కానిస్టేబుళ్లు కలిగిన ప్రత్యేక టీమ్‌లను జిల్లా అధికారులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతీ టీమ్‌లో ఒక మహిళా సిబ్బంది ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ లో గుర్తించి స్వాధీనం చేసుకున్న పిల్లలను ఆయా జిల్లాల్లోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీలకు అప్పగిస్తారని అన్నారు. చైల్డ్ వెల్ఫర్ కమిటీల ద్వారా దొరికిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తారని, సరైన చిరునామా దొరకని పిల్లలను షెల్టర్ హోంలలో ఉంచుతారని అన్నారు. ఈ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం సందర్భంగా హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలలో బాల కార్మికులు దొరికినట్లైతే ఆయా యజమానులపై బాలకార్మిక నిషేధ చట్టం, వెట్టిచాకిరి నిరోధక చట్టం తదితర చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా గొర్రెలు, మేకల కాపరులుగా, కిరాణం షాప్‌లు, మెకానిక్ షాపులు, హోటళ్లలో పని చేస్తున్న వారిని, బిక్షాటన చేస్తున్న, ఇటుక బట్టీలు, పౌల్ట్రీఫామ్‌లలో పని చేసిన, ఇతర ఏ ప్రాంతాల్లోనైనా పని చేస్తున్న వారిని గుర్తించి వారి తల్లితండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించాలని, లేదా స్టేట్ హోమ్‌కు పంపించాలన్నారు. ఎవరైనా వీది బాలలను చూసినప్పుడు 1098 లేదా, 112, 100, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఖమ్మం నుండి వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న అడిషన్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టనున్న అపరేషన్ ముస్కాన్ -10 అన్నారు. ఈ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారులు లింగయ్య, లక్ష్మయ్య, సిఐ అప్పు, ఆరోగ్య శాఖ డాక్టర్ ప్రమీల, టి.విష్ణువందన (డి సి పి యు , డబ్ల్యు సి డి మరియు ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి) కార్మిక శాఖ చెందిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు, వ్యెంగమాంబ, శాస్త్రి, యేసుపాదం, నాలుగు డివిజన్ల పోలీసు డివిజన్ ఎస్ఐలు, టీమ్ సభ్యులు, సిసిఆర్ బి ఏ ఎస్ ఐ జ్యోతి, షేర్ ఓపెన్ షెల్టర్ కోఆర్డినేటర్, ఏ ఐ డి డిస్ట్ కోఆర్డినేటర్ డిసిపియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం వైద్య చరిత్రలో వెంకటేశ్వర హాస్పిటల్ ఒక ఓమైలురాయి

**-మొట్టమొదటిసారిగా టి .ఏ.వి.ఆర్.విధానాన్ని విజయవంతంగా పూర్తి చేసిన వెంకటేశ్వర హాస్పిటల్ వైద్య బృందం**





తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం వైద్యరంగంలో ఒక వినూత్నమైన ప్రయోగం ఖమ్మంలోని వెంకటేశ్వర హాస్పిటల్ లో జరిగింది. 70 ఏళ్ల వృద్ధ మహిళకు క్రిటికల్ కార్డియాక్ కండిషన్ ను అత్యాధునిక ట్రాన్స్ క్యాథెటర్ అయోటిక్ వాల్ రిప్లేస్మెంట్(టి. ఏ.వి.ఆర్) విధానం ద్వారా విజయవంతంగా చికిత్స చేయబడిందని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ హర్ష తేజ తెలిపారు. ఈ మైలురాయి ప్రక్రియకు ప్రముఖ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ హర్ష తేజ పేర్ల నాయకత్వం వహించారు. తీవ్రమైన గుండె వైఫల్యం, అధిక రక్తపోటుతో బాధపడుతున్న రోగికి ఆమె కోమోరబిడిటీల కారణంగా సంప్రదాయ ఓపెన్ హార్ట్ సర్జరీ తో గణనీయమైన నష్టాలను ఎదుర్కొనే అవకాశం ఉన్నందువల్ల తక్కువ ఇన్వేసివ్ విధానం అవసరాన్ని గుర్తించి డాక్టర్ హర్ష తేజ టి. ఏ .వి.ఆర్ విధానాన్ని ఎంచుకున్నారు ఇది తొడ దమని ద్వారా (రక్తనాళం) ద్వారా నిర్వహించబడుతుంది. టి.ఏ.వి.ఆర్ పద్ధతితో వ్యాధిగ్రస్తమైన విఫలమైన బృహద్దమని కవాటాన్ని క్యాథెటార్ ద్వారా మార్పిడి చేయడం తద్వారా ఓపెన్ హార్ట్ సర్జరీని నివారించడం జరుగుతుంది. ఈ పద్ధతి అధిక ప్రమాదం ఉన్న రోగులకు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. అతి త్వరగా కోలుకొని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అవ్వడానికి సురక్షితమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. డాక్టర్ హర్ష తేజ పేర్ల తన నైపుణ్యంతో ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు ప్రక్రియ తర్వాత రోగి వాల్ లోపం లేకుండా అద్భుతమైన రికవరీని పొందారు ఆమె పరిస్థితి నిలకడగా ఉంది మందుల సహాయంతో ఆమె త్వరగా సాధారణ జీవితానికి తిరిగి వచ్చింది. వినూత్నమైన మరియు ప్రాణాలను కాపాడే ప్రక్రియలు పట్ల డాక్టర్ హర్ష తేజ పేర్ల యొక్క నిబద్ధతను నొక్కి చెప్పే సంచలనాత్మక కేసు ఖమ్మంలో మొట్టమొదటిసారిగా జరిగింది ఈ చికిత్స విధానం సాధారణంగా హైదరాబాదు లాంటి మెట్రో నగరాల్లో మరియు ప్రధాన పట్టణాలలో 20 నుండి 35 లక్షల మధ్యలో ఖర్చవుతుంది మొట్టమొదటిసారిగా తక్కువ ఖర్చుతో అత్యాధునికమైన వైద్య సేవలు అందించడంలో వెంకటేశ్వర హాస్పిటల్ యొక్క అంకిత భావాన్ని హైలైట్ చేస్తుంది. టి.ఏ.వి.ఆర్ విధానం గురించి ట్రాన్స్ క్యాతెటర్ అయోటిక్ వల్ల రిప్లేస్మెంట్ అనేది బృహద్మన కవాటాల సంబంధ స్టినోసిస్ తద్వారా ఎదురయ్యే హార్ట్ ఫెయిల్యూర్ కు చికిత్స చేయడానికి ఉపయోగించే అతి తక్కువ ఇన్వేసివ్ సర్జికల్ విధానం ఈ ప్రక్రియతో గుండెకు తుడదమని ద్వారా కేతేటర్ను త్రేడ్ చేయడం తద్వారా వ్యాధిగ్రస్తమైన కవాటాన్ని కొత్త వాల్వ్ మార్చడం జరుగుతుంది సాంప్రదాయ ఓపెన్ హార్ట్ సర్జరీకి అధికారి పరిగణించబడే రోగులకు టి. ఏ.వి.ఆర్ ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది ఇది తక్కువ సమయంలో పూర్తిగా కోలుకొని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అవ్వడానికి ,మెరుగైన ఆరోగ్యాన్ని అందించే ప్రయోజనాన్ని అందిస్తుంది వెంకటేశ్వర హాస్పిటల్ అధునాతన వైద్య సాంకేతికత సామర్థ్యాన్ని ఇది ఉదాహరణగా చూపిస్తుందన్నారు.

# ప్రజల సౌకర్యార్థమే జాతీయ రహదారుల నిర్మాణం

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : ఇప్పుడు మేము వేస్తున్న సీసీ రోడ్లన్నీ ప్రజల సౌకర్యార్థమేనని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశంలో అన్నారు. గతంలో ఉన్న జాతీయ రహదారులకు ఇపుడు ఉన్న జాతీయ రహదారులకు సాక్షాత్తు ముఖ్యమంత్రి డిల్లీ వెళ్లినప్పుడల్లా కేంద్ర మంత్రులతో దగ్గర లిస్ట్ పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు రూ.655 కోట్ల తో ఈ సంవత్సరం 6 రోడ్లు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఆయా వివరాలను శనివారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల మీడియా సమావేశంలో వివరించారు. గతంలో తాను ఆర్ అండ్ బి మంత్రిగా ఉన్నప్పుడు ఈ రహదారుల గురించి ప్రతిపాదన చేసినట్లు గుర్తు చేశారు. కొత్తగూడెం పాల్వంచకు బైపాస్ రోడ్డు 25 కిలోమీటర్ల మేర రూ.450 కోట్లు, ఎన్ హెచ్ 365ఏ ఎన్ హెచ్ 163జి మిస్సింగ్ లింక్ కలపడానికి 6 కిలోమీటర్ల మేర రూ.125 కోట్లు, భద్రాచలం పట్టణంలో ఎన్హెచ్30 అభివృద్ధి కోసం 7 కిలోమీటర్ల మేర రూ.50 కోట్లు కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి రూ.2.64 కోట్లు కిన్నెరసాని పాత బ్రిడ్జి పక్కన కొత్త బ్రిడ్జి కోసం రూ.20.22 కోట్లు కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు 7 కోట్లు మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధి కోసం 654.86 కోట్ల రూపాయల పనుల కోసం ఆమోద ముద్ర పడిందన్నారు. రానున్న మూడు నెలల్లో డిపిఆర్ తయారుచేసి పనులు ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. ముఖ్యంగా ఆ రోజుల్లో విజయవాడ- జగదల్పూర్ జాతీయ రహదారి మంజూరు చేసినప్పుడు రుద్రపూర్ నుంచి పాల్వంచ ఊరు బయటికి తీసుకువెళ్లాలని ఆలోచనతో ఉన్నప్పుడు కొత్తగూడెం ప్రజల కోరిక మేరకు ఊర్లో నుంచి తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. నేడు ట్రాఫిక్ పెరగటంతో బైపాస్ రోడ్డు అడిగామన్నారు. అను శెట్టిపల్లి నుంచి కొత్తగూడెం నుంచి తిరిగేసుకుని పాల్వంచ రోడ్డు కలుస్తుందన్నారు . అది మొత్తం 25 కిలోమీటర్లు. కొత్తగూడెం అనుసందంగా ఉన్న జాతీయ రహదారికి అన్ని రోడ్లు కలిసే విధంగా నిర్ణయించడం జరిగిందన్నారు . ఈ రోడ్డు రూ. 450 కోట్లతో ప్రతిపాదన పెట్టడం జరిగింది. రెండోది జాతీయ రహదారికి శాంక్షన్ వచ్చింది కాబట్టి రూ. 125 కోట్ల తో 7 కిలోమీటర్ల తో ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు మాదిరిగా ఏర్పడుతుందన్నారు. ఖమ్మం చుట్టూ వచ్చే రింగ్ రోడ్డు నేషనల్ హైవే అథారిటీ కాబట్టి ఎక్కడ బడితే అక్కడ రోడ్లు ఎక్కడానికి ఉండదు. నేషనల్ హైవే ఎగ్జిట్ ఇచ్చిన వాటి నుంచి రోడ్ ఎక్కాలి. ఖమ్మం నగరం చుట్టూ ఉన్న రహదారికి సర్వీస్ రోడ్ కావాలని కేంద్రానికి కోరడం జరిగిందని మంత్రి తుమ్మల వివరించారు. మూడో ది భద్రాచలం టౌన్ లో ఉన్న కొత్త బ్రిడ్జి నుంచి ఊరు చివరి వరకు 7 కిలోమీటర్ల వరకు 6 లైన్ రహదారి విస్తరణ కోసం రూ. 50 కోట్ల తో మంజూరు చేశారు. జాతీయ రహదారిలో ఉన్న నూతన కలెక్టరేట్ వద్ద ఫుట్ పాత్ బ్రిడ్జి రూ.2.46 కోట్ల తో, పాల్వంచ దగ్గర బ్రిడ్జి రెండో బ్రిడ్జి నిర్మాణం కోసం 20.22 కోట్ల తో అదేవిధంగా కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు వరకు రూ. 7 కోట్ల కు ప్రతిపాదన తయారు చేయడం జరిగింది. అది కూడా శాంక్షన్ ఇవ్వడం జరిగింది. భద్రాచలం నుంచి ఏటూరు నాగారం గతంలో శాంక్షన్ ఇచ్చారు కానీ నెంబర్ ఇవ్వలేదు. గొదావరి వెంట బొగ్గు గనుల ఉన్నాయి కాబట్టి నేషనల్ హైవే అడిగాం. అది 93 కోట్ల. జగ్గయ్యపేట, తల్లాడ వైరా, కొత్తగూడెం రోడ్డు వస్తే నాలుగు లైన్లో రోడ్డు విస్తరణ పెండింగ్ లో ఉంది. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అది కూడా కేంద్రానికి నివేదిక ఇవ్వడం జరిగింది. భద్రాచలం టు రాజమండ్రి జాతీయ రహదారి గతంలో ఇవ్వడం జరిగింది పోలవరం ముంపు ప్రాంతం కావడంతో అది పెండింగ్లో పెట్టారు దానిని దమ్మపేట నుంచి అశ్వరావుపేట కి ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కొత్త గా ఖమ్మం నగరం సమీపంలోని నాయుడుపేట నుంచి రాపర్తి నగర్ వరకు రెండు బ్రిడ్జిలు అడుగుతున్నాము. శ్రీ శ్రీ విగ్రహం దగ్గర ఒక ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఒక బ్రిడ్జి నిర్మాణం జరిగితే సిగ్నల్ ఫ్రీ ఉంటుంది కాబట్టి ఎవరికి ఇబ్బందులు ఉండదు. దీనికి రూ 80 కోట్లతో ప్రతిపాదనలు తయారుచేయడం జరిగిందన్నారు. కార్యక్రమం లో నగర మేయర్ పునుకొల్లు నిరజా, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.దుర్గాప్రసాద్, నేషనల్ హై వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని 15 టు వీలర్ వాహనాలు సీజ్

**-టూ టౌన్ ఎస్ఐ.**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి మిర్యాలగూడ పట్టణంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసిన పోలీసులు . ఉన్నతాది , కారుల ఆదేశానుసారం పట్టణంలో శనివారం నాడు వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది, అందులో భాగంగా 15 నెంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగినది. ఇప్పటివరకు కూడా నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి వాహనదారులకు కౌన్సిలింగ్ మాత్రమే నిర్వహించడం జరిగింది. కాని 1 జూలై నుండి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేయడమే కాక అట్టి వాహనదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. కావున వాహనదారులు అందరూ తప్పనిసరిగా వాహనాల నెంబర్ ప్లేట్లను మరియు సంబంధిత పత్రము లను కలిగి ఉండాలి. మిర్యాలగూడ పట్టణ టు టౌన్ ఎస్సై వివరాలు తెలిపారు.

## వర్షాకాలం దృశ్య అధికారులుఅప్రమత్తంగా ఉండాలి

### – కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ తరంగాలు**

సరూర్ నగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య నేతృత్వంలో హయత్ నగర్ సర్కిల్ కు సంబంధించి కార్పొరేటర్లతో మరియు వివిధ శాఖల అధికారులతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ. హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండడంవల్ల పలు కలనిలో సీసీ రోడ్లు లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ముఖ్యంగా వర్షాలు పడినపుడు రోడ్లపై ఎక్కడ వర్షపు నీరు నిలవకుండా గుంతలు ఉన్నచోట తగు చర్యలు తీసుకోవాలని. గత కొద్ది నెలలుగా GHMC నుండి కొత్త స్ట్రీట్ రావడం లేదని, డివిజన్లోని పలుచోట్ల విద్యుత్ స్తంభాలు ఉన్నప్పటికీ వాటికి వీధి దీపాలు లేకపోవడంతో చిన్నపిల్లల మహిళలు ఇళ్లలో నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారని.చెట్ల కొమ్మలను తొలగించడానికి ప్రతిరోజు డివిజన్ వారీగా కనీసం 2 త్రిపులా వాహనాన్ని ఏర్పాటు చేయాలని వారు తెలిపారు.అదేవిధంగా ప్రస్తుతం హయత్ నగర్ డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ , . రెడ్డి కార్పొరేటర్ లచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం కు అనుమతి కల్పియ్యకపోవడం అవమానపరచడమే

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**



సిపిఎం జిల్లా కమిటీ ఇతర 20 ప్రజాసంఘాల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రిని కల్పించి వినతిపత్రం ఇప్పిస్తామని చెప్పి తీసుకు వెళ్లిన పోలీసులు కనీసం వినతి పత్రాలు తీసుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి వెళ్లిపోవడం అవమానపరచడమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు.జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష సమావేశం కోసం కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన సమావేశం అనంతరం సిపిఎం ఇతర ప్రజా సంఘాలతో వినతి పత్రాలు ఇప్పిస్తామని చెప్పి పోలీసులు అధికారులు కలెక్టర్ ఆఫీస్ కి పిలిచారు.మూడు గంటలకు పైగా వెయిటింగ్ చేయించారు.తీరా ముఖ్యమంత్రి కనీసం సిపిఎంతోపాటు ఏ ఒక్క ప్రజా సంఘానిది కూడా వినతి పత్రాలు తీసుకోకుండా వెళ్లడం అనేది ప్రజలను అవమానపరచడమే అని ఆయన అన్నారు గతంలో అనేకమంది ముఖ్యమంత్రులను కలిసి వినతి పత్రాలు ఇచ్చారు నియంతృత్వ ప్రభుత్వమని చెప్పుతున్న కేసిఆర్ కూడా ప్రతి పత్రాలు తీసుకున్నాడు కానీ ప్రజా ప్రభుత్వం అని చెప్పి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని గొప్ప గొప్ప మాటలు చెబుతున్న ముఖ్యమంత్రి మాత్రం కనీసం ప్రజా సమస్యలు కాగితం రూపంలో తీసుకోవడానికి కూడా తీరిక లేదు కానీ ఒక ప్రైవేట్ హాస్పటల్ ప్రారంభానికి మాత్రం సమయం ఇవ్వడం అంటేనే ఈ ప్రభుత్వానికి ప్రజల పట్ల ఏ వైఖరి ఉంది ప్రజలను దోచుకునే కార్పొరేట్ సంస్థల పట్ల ఎలాంటి వైఖరి ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందని ఆయన అన్నారు మరోసారి పార్టీలను గాని ప్రజా సంఘాలను గాని పిలిచి అవమానపరిచే చర్యలను చేపట్టదని పోలీస్ జిల్లా అధికారులకు సిపిఎం సూచన చేసింది. అంతే కాదు ముఖ్యమంత్రి తన కోసం ట్రాఫిక్ ఆంక్షలు పెట్టొద్దని అనేక సందర్భాలలో చెప్పారు. కానీ నేడు జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ముఖ్యమంత్రి సమావేశం జరుగుతుంటే బయట ట్రాఫిక్ మళ్లించి ఆంక్షలు పెట్టడం ఫలితంగా వర్షంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రభుత్వం ఏదైతే చెబుతుందో ఆచరణలో పాటిస్తే మంచిదని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చుక్కయ్య,టి ఉప్పలయ్య జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్ గొడుగు వెంకట్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ తదితర ప్రజాసంఘాల నాయకులున్నారు.

# పర్యాటక అభివృద్ధికి స్వచ్ఛ దర్శన్ పథకం కింద 110 కోట్లు సాంక్షన్





### –సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్, తరంగాలు**

పర్యావరణ పర్యాటక అభివృద్ధిలో భాగంగా పేదలకు ఉపాధి అవకాశాలు కలిగేలా ఉండాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని స్టేట్ ఛాంబర్ లో అనంతగిరి పర్యాటక అభివృద్ధిపై చేపట్టాల్సిన పనులపై అటవీ, దేవాదాయ, మిషన్ భగీరథ, భూగర్భ జలాల, మున్సిపల్ విభాగాల అధికారులతో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లతో కలిసి శాసనసభ సభాపతి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించి సభాపతి మాట్లాడుతూ... జిల్లాలో పర్యావరణ పర్యాటక అభివృద్ధికి స్వచ్ఛ దర్శన్ పథకం కింద 110 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఇట్టి నిధులతో 213 ఎకరాల్లో పనులు చేపట్టేందుకు ప్రణాళికల రూపొందించారని ఆయన సభాపతి తెలిపారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి నిధులు వృధా చేయకుండా అవసరమైన పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఖర్చుతో చేపడుతున్న పనులతో పేదలకు ఉపాధి కలిగేలా ఉండాలని అదేవిధంగా ఆదాయ వనరులపై నివేదిక రూపొందించాలని ఆయన సూచించారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా చెట్లను ఎక్కువగా తొలగించకుండా అభివృద్ధి పరచాలని తెలిపారు. ఏ ప్రాజెక్టులకు ఎంతెంత ఖర్చు పెడతారో స్పష్టమైన నివేదికలను అందించాలని సభాపతి సూచించారు. గతంలోనే పర్యాటక అభివృద్ధికి 225 కోట్లు మంజూరైనప్పటికీ 25 కోట్లతోనే అభివృద్ధి పనులు చేశారని ఆయన తెలిపారు. పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చొరవ వల్ల కోట్ పల్లి ప్రాజెక్టు లో బోటింగ్ చేయడం వల్ల పర్యాటకుల సందడి పెరిగిందని, దీనివల్ల స్థానికులకు ఉపాధితోపాటు హైదరాబాదు నుండి వికారాబాద్ వరకు రహదారులకు ఇరువైపులా ఎన్నో హొటల్లు వెలిశాయని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యాటక ప్రాంత అభివృద్ధిలో భాగంగా స్థానికులకు పూర్తిస్థాయిలో ఉపాధి అవకాశాలు ఉండాలన్నారు. పర్యాటక ప్రాంత అభివృద్ధితో జిల్లాలోని పలు ప్రాంతాలు వృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. జిల్లాలోని అనంతగిరి ప్రాంత అభివృద్ధి తో పాటు కోట్ పల్లి, సర్పన్ పల్లి, శివసాగర్, లక్నాపూర్ ప్రాజెక్టులు, దామగుండం ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. పర్యావరణ పర్యాటక అభివృద్ధిలో భాగంగా చేపట్టే వివిధ పనుల వివరాలను ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ మేనేజర్ సుమతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ జిల్లా అధికారి రేణుక, ఇఇ సుందర్, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డివైఎస్ఓ హనుమంతరావు, మత్స శాఖ అధికారి సౌజన్య, దేవాదాయ శాఖ అధికారి నరేందర్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమీక్ష

### – మొద్దు లచ్చి రెడ్డి



**ఎల్బీనగర్ తరంగాలు**

జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి.యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వర్షాకాలంలోతీసుకోవాల్సిన జాగ్రత్తల ( MANSOON ) సమీక్ష కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించాలని. ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఎంటమాలజీ, UBD సెక్షన్, వెటర్నరీ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులతో కలిసి వర్షా కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సమీక్ష ఏర్పాటు చేయడం జరిగిందని. బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ లో శివారులో నూతన కాలనీలు చాలా ఉన్నాయని మౌలిక వసతులను కల్పించాలని. లోతట్టు ప్రాంతాలు చాలా ఉన్నాయని చిన్నపాటి వర్షానికి రోడ్లపై వర్షపు నీరు నిలిచి ఇబ్బందికరంగా మారుతుందని కావున వెంటనే పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్. మరియు జిహెచ్ఎంసి సురేష్ బాబు, దామోదర్ రావు, పావని,TPS మాన్సూర్, DE లావణ్య, వెటర్నరీ ఆఫీసర్ యాదగిరి, శానిటేషన్ SS అజీమ్ ఉద్దీన్, రవీందర్ రెడ్డి, మరియు సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

# వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్,వాసవి క్లబ్ హన్మకొండ వాసవి క్లబ్ వనిత హన్మకొండ గ్రేటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం 30-06-2024 ఆదివారం రోజున ఉ 8:30 ని?ల నుండి మ? 12.30 నిఎ?ల వరకు హన్మకొండ రెడ్డి కాలనీ రోడ్ నెంబర్ 3 లోని క్రాంతి హై స్కూల్ లో నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ తమ ఆరోగ్యానికి సంబంధించి సలహాలు సూచనలు పొందగలరని ఈ వైద్య శిబిరంలో డా? బి. సంధ్యారాణి, స్త్రీల వైద్య నిపుణగాలు డాఎఎ యం. వినీల్ రెడ్డి చెవి, ముక్కు, గొంతు సర్జన్ డా? అర్వింద్ భూపతి న్యూరో ఫిజిషియన్ డా? తోట నాగరాజు దంత వైద్య నిపుణులు డా? సనత్ జనరల్ ఫిజీషియన్" ప్రవీణ్ కుమార్ డా? గుండా రవిందర్ మెడికల్ ఆఫీసర్ డా? మాడిశెట్టి సుస్మిత దంత వైద్యులు వాసన్ ఐ కేర్ డా? శ్వేత అప్తమాలజిస్ట్, అరుణ్ కుమార్ %ద% ఎ. ఆర్. వినయ్ సీనియర్ మార్కెటింగ్ డా? అంచూరి కార్తీక్ మెడికల్ ఆఫీసర్, ఎన్.ఐ.టి.- వరంగల్ లు పాల్గొంటున్నారు.ఈ వైద్య శిబిరం కీ?శే? గుండా శేఖరయ్య జ్ఞాపకార్థం నిర్వహించబడుతుంది.

## ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలి

### సింగరేణికి కేటాయించాలి



**ఆసిఫాబాద్,జూన్ తరంగాల్**

ఆసిఫాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌక్ లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బీజేపీ ప్రభుత్వం వేలం వేస్తున్నదని. సింగరేణి కంపెనీ కూడా ప్రయివేటు సంస్థలతో పాటు వేలంపాటలో పోటీ పడాలని నిర్ణయించిందనీ ఈ నిర్ణయం సరికాదు అన్నారు.

MOVIES TIME

ఆదివారం 30, జూన్ 2024

తరంగాలు
Tharangalu Daily News Paper



# పూర్తి కావస్తున్న హరిహరవీరమల్లు

పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న పీరియాడికల్ చిత్రం 'హరిహర వీరమల్లు' 'ధర్మం కోసం యుద్ధం' అనేది ఉపశీర్షిక. తొలుత ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. ఆయన మరో చిత్రంతో బిజీగా ఉండటం వల్ల ఆయన పర్యవేక్షణలో జ్యోతి కృష్ణ సినిమాను పూర్తి చేయనున్నారు. మెగా సూర్య మూవీస్ పతాకంపై ఎ.ఎం.రత్నం ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన గ్లింప్స్ టీజర్స్, పోస్టర్స్ విపరీతంగా సినిమాకు హైప్ ఇచ్చాయి. సినిమా ఆగిపోయిందని, షూటింగ్ జరగడం లేదని ఎన్ని ప్రచారాలు జరిగినా సినిమాకు క్రేజ్ మాత్రం తగ్గలేదు. నెగటివ్‌గా పబ్లిసిటీ జరిగిన ప్రతిసారీ చిత్రం బృందం అప్‌డేట్ ఇస్తూనే ఉంది. ఇప్పటికే ఈ చిత్రం 50 శాతానికి పైగా చిత్రీకరణ పూర్తయింది. పవన్ కల్యాణ్ చేయాల్సింది 20 నుంచి 25 రోజులు మాత్రమే. తాజాగా ఈ చిత్రం గురించి నిర్మాత ఎ.ఎంరత్నం లేటెస్ట్ అప్‌డేట్ ఇచ్చారు. ఓ మీడియాతో మాట్లాడిన ఆయన సినిమా విశేషాలను వెల్లడించారు. 'పవన్ కల్యాణ్ షూటింగ్ చాలావరకూ పూర్తయింది. ఇంకో 20-25 రోజులు ఆయన షూటింగ్ చేస్తే సినిమా పూర్తవుతుంది. అది కూడా ఆయన వీలునుబట్టి త్వరలోనే పూర్తి చేసే -లాన్ చేస్తున్నారు. అమెజాన్ ఓటీటీ హక్కులు తీసుకుంది. వారి అగ్రిమెంట్ ప్రకారం సినిమా అక్టోబర్‌లో విడుదల కావాలి. వాళ్లని రిక్వెస్ట్ చేసి విడుదల కాస్త వెనక్కి తీసుకెళ్తాం. ఈ ఏడాదిలోనే సినిమాను విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. మాగ్జిమం డిసెంబర్‌లో సినిమా ప్రేక్షకుల ముందుకొస్తుంది. షూటింగ్ పెండింగ్ ఉన్నా సినిమా పని జరుగుతూనే ఉంది. మచిలీపట్నం పోర్ట్ సీక్వెన్స కొన్ని సీన్స ఉన్నాయి. ఆ సన్నివేశాల సీజీ బావుండాలని ఇరాన్లో చేయిస్తున్నాం. కుస్తీ ఎపిసోడ్ బెంగళూరులో సీజీ చేస్తున్నారు. ఛార్మినార్ సన్నివేశాలను హైదరాబాద్‌లోనే చేయిస్తున్నారు.



# భాగ్యశ్రీ జోరు మామూలుగా లేదు

నక్కతోక తొక్కి టాలీవుడ్‌లోకి అడుగుపెట్టినట్టుంది పూణే భామ భాగ్యశ్రీబోర్సే. తెలుగులో ఈ ముద్దుగుమ్మ నటించిన ఒక్క సినిమా కూడా ఇంతవరకూ విడుదల కాలేదు. కానీ అవకాశాలు మాత్రం వరుస పెట్టాయి. దానికి కారణం కేవలం భాగ్యశ్రీ అందమే. లుక్ పరంగా తెలుగు నేటివిటీకి దగ్గరగా ఉండటం కూడా ఓ కారణం కావొచ్చు. రవితేజ 'మిస్టర్ బచ్చన్'లో భాగ్యశ్రీ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా విడుదల కాకుండానే మరో మూడు తెలుగు సినిమాలకు సంతకం చేసేసింది ఈ అందాలభామ. అందులో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న సినిమా ఒకటి. ఈ సినిమా షూటింగ్‌లో కూడా ఇప్పటికే భాగ్యశ్రీ పాల్గొన్నట్టు తెలుస్తున్నది. ఇక రెండో సినిమా నానిది. ఆయన హీరోగా సుజిత్ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనుంది. అందులో కూడా భాగ్యశ్రీబోర్సేనే కథానాయిక. వచ్చే ఏడాది ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుంది. అలాగే.. 'లక్కీభాస్కర్' తర్వాత దుల్కర్ సల్మాన్ మళ్లీ తెలుగులోనే ఓ సినిమా చేయనున్నారట. రవి అనే కొత్త దర్శకుడు తెరకెక్కించనున్న ఈ సినిమాలో కూడా భాగ్యశ్రీబోర్సేనే కథానాయికగా కన్ఫర్మ్ అయ్యిందట. ఈ సినిమా ప్రకటన త్వరలో రానుంది. ఈ అందాలభామ జోరు చూస్తుంటే, అనతికాలంలోనే టాలీవుడ్ టాప్ హీరోయిన్ అనిపించుకునేలా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


# యాక్షన్‌తో రఫ్ఫాడిస్తుంది

ఇటీవలే 'అరణ్మనై-2' (తెలుగులో 'బాక్') చిత్రంలో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది అగ్ర కథానాయిక తమన్నా. కథాంశాల ఎంపికలో కొత్తదనానికి పెద్దపీట వేస్తూ కెరీర్‌లో దూసుకుపోతుందీ భామ. తాజా తెలుగు చిత్రం 'ఓదెల-2'లో ఈ అమ్మడు యాక్షన్ విన్యాసాలతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నది. అశోక్‌తేజ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్ నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో కీలకమైన యాక్షన్ ఎపిసోడ్స్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ సన్నివేశాల కోసం తమ న్నా ప్రత్యేక శిక్షణ తీసుకుందని, ఆమెలోని ఇంటెన్స్ యాక్షన్ కోణాన్ని ఆవిష్కరించే చిత్రమవుతుందని దర్శకుడు తెలిపారు. 'ఓదెల' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కిస్తున్న ఈ సినిమా యాక్షన్, థ్రిల్లింగ్ అంశాలతో ఆద్యంతం ఉత్కంభరితంగా సాగుతుందని నిర్మాతలు తెలిపారు. హెబ్బాపటేల్, వశిష్ట ఎన్ సింహ, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్ ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాత: డి.మధు, దర్శకత్వం: అశోక్‌తేజ.



# విజయుడిగా విశ్వరూపం

'కల్కి 2898 ఏడీ' సినిమా చూసిన వాళ్లంతా హఠాత్తుగా అర్జునుడి పాత్రలో కనిపించిన విజయ్ దేవరకొండను చూసి ఫిదా అయిపోతున్నారు. ఇన్నాళ్లు యూత్ ఐకాన్‌గా మాత్రమే కనిపించి, మురిపించిన విజయ్ దేవరకొండ.. 'కల్కి 2898 ఏడీ'లో గాండీవాన్ని ధరించి, అర్జునుడిగా కాసేపు చెలరేగిపోయాడు. నిజానికి మైథలాజికల్ పాత్రలు రావడమే అరుదు. పైగా అర్జునుడి పాత్ర. నిడివి తక్కువే అయినా అదరహో అనిపించాడు. విజయుడిగా విజయ్ మేకోవర్, చెప్పిన పవర్‌ఫుల్ డైలాగులు, పలికించిన ఎమోషన్స్ 'కల్కి' హైలైట్స్‌లో భాగమయ్యాయి. తెరపై విజయుడిగా విజయ్ దేవరకొండను చూడగానే ప్రేక్షకుల్లో ఊహించని స్థాయిలో స్పందన వస్తున్నది. ఏదిఏమైనా విజయ్ అని పేరు పెట్టుకున్నందుకు ధనుర్ధారి విజయుడిగా తెరపై విశ్వరూపం చూపించి, సార్థకనాముడు అనిపించుకున్నాడు విజయ్ దేవరకొండ. 'కల్కి 2898ఏడీ' సినిమాతో.. విజయ్‌తో మైథలాజికల్ కేరక్టర్లు కూడా ట్రై చేయొచ్చని నిరూపితమైందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# ఆ శుభవార్త ముందే పంచుకుంటా: విక్కీ కౌశల్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ ప్రెగ్నెంట్ అంటూ కొన్ని రోజులుగా వస్తోన్న వార్తలపై ఆమె భర్త విక్కీ కౌశల్ స్పందించారు. తన కొత్త చిత్రం ప్రమోషన్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ రూమర్ గురించి మాట్లాడారు. 'అలాంటి శుభవార్త ఉంటే మేమే స్వయంగా మీతో పంచుకుంటాం. సరైన సమయం వచ్చినప్పుడు మేం ఆ విషయాన్ని చెప్పడానికి సిగ్గుపడం' అని చెప్పారు. ఇక పెళ్లి తర్వాత తనలో వచ్చిన మార్పులపై విక్కీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'పెళ్లి తర్వాత ప్రతిఒక్కరిలో మార్పు వస్తుంది. మరో వ్యక్తితో కలిసి జీవితాన్ని ప్రారంభించడం చాలా పెద్ద విషయం. అప్పటివరకు మన కోసం ఆలోచిస్తాం.. వివాహం అనంతరం ఇద్దరి గురించి ఆలోచించాలి. ప్రతీ నిర్ణయం ఇద్దరికీ అనుగుణంగా తీసుకోవాలి. నా 36 ఏళ్ల జీవితంలో మొదటి 33 ఏళ్ల కంటే గత రెండున్నరేళ్లలోనే ఎంతో ఉన్నతంగా ఆలోచించడం ప్రారంభించాను. వివాహం తర్వాత ఎన్నో విషయాల్లో మార్పు వచ్చింది' అని చెప్పారు. కత్రినా - విక్కీలు 2021డిసెంబర్‌లో ఒక్కటైన విషయం తెలిసిందే. విక్కీ కౌశల్ త్వరలోనే 'బ్యాడ్ న్యూజ్'తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆనంద్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో త్రిప్తి దిమ్రి, అమీ విర్క్ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. వాస్తవిక సంఘటనల ఆధారంగా రానున్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్ జులై 19న ప్రేక్షకుల ముందుకురానుంది.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com